తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
20 ఆగస్టు 2025
పేజీలు : 08
Follow :

# వరద ప్రవాహంతో కూలిన ఇంటిగోడ

**పాక్షికంగా దెబ్బతిన్న ఇందిరా కాలనీలోని ఇల్లు**

**వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన 350 నాటు కోళ్లు, కోళ్ల ఫారం**

**కాలనీ వాసులను సురక్షిత ప్రాంతానికి తరలించిన అధికారులు**



**మంగపేట ఆగస్ట్ 19(జనంసాక్షి) :** సోమవారం ఉదయం నుండి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి ఇంటిగోడ కూలిన సంఘటన మండలంలోని కమలాపురం గ్రామం ఇందిరా కాలనీలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోగుల ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం కమలాపురం గ్రామంలో ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షానికి ఎన్నడూ లేనివిధంగా ఎర్రవాగు ఉధృతంగా ప్రవహించడంతో ఎర్రవాగు సమీపంలో ఉన్న తమ ఇండలోకి నీరు వచ్చాయని ఆ ప్రవాహానికే ఇంటి గోడ పడిపోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ ప్రవాహంలోనే ఇంట్లోని నిత్యవసర వస్తువులు, ఫర్నిచర్, ఎలక్ట్రికల్ వస్తువులు పూర్తిగా తడిసిపోయాయని కొన్ని వస్తువులు వరద ప్రవాహంలో కొట్టుకపోయాయని వారు వాపోయారు. ఏం చేయాలో తెలియని పరిస్థితిలో అధికారులు వెంటనే వచ్చి తమను సురక్షిత ప్రాంతానికి తరలించారని కాలనీవాసులు తెలిపారు. వరద ప్రవాహంతో తమ ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని ఇలానే ఇంట్లో ఉంటే ఎప్పుడు కూలిపోతాయోనని భయం భయంతోనే ఉన్నామని వారు తెలిపారు. అలాగే అదే కాలనీకి చెందిన జనగం సమ్మయ్య కొడుకు శ్రీకాంత్ లు నాటు కోళ్ల వ్యాపారులు తాము నిర్మించుకున్న కోళ్ల ఫారం అందులో పెంచుతున్న సుమారు 350 నాటు కోళ్లు వరద ప్రవాహంలో కొట్టుకపోయాయని వారు కన్నీరుమునీరయ్యారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి నష్టపరిహారాన్ని చెల్లించాలని వారు కోరారు.

# వర్షానికి కూలిన ఇల్లు



**దస్తురాబాద్, ఆగష్టు 19 (జనంసాక్షి):** మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రానికి చెందిన గంప భారతి ఇల్లు కూలిపోయిందని ఆమె తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం మూడు రోజులనుండి కురుస్తున్న వర్షాలకు పాత ఇల్లు కావడంతో ఇంటికి ఒక వైపు భాగం వానకు తడిసి గోడ కూలిపోయిందని ఆమె తెలిపారు. గోడ కూలిపోయే సమయంలో ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం ఏమి జరగలేదని ఆమె అన్నారు. అయితే పాత ఇల్లు కావడంతో జాగ్రత్త గానే ఉన్నామని అందులో ఉన్న సామాగ్రి మాత్రం పాడైపోయిందని ఆమె అన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక తహసీల్దార్ బత్తుల విశ్వాంబర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించామని తెలిపారు. అర్ఐ రచన, కార్యదర్శి రాజశేఖర్ పాల్గొన్నారు.



## భూభారతి దరఖాస్తులు పరిష్కరించాలి

- **కలెక్టర్ సత్య శారదా దేవి**

**వరంగల్ ప్రతినిధి,ఆగష్టు 19(జనంసాక్షి):** భూభారతి దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులు అందరూ సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టరేట్ నుండి ఆర్డీవోలు, వివిధ మండలాల తహసీల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి పాల్గొని భూభారతి దరఖా స్తులపై సమీక్ష నిర్వహించారు.

వార్త మెయిన్ 7లో

## నీరు పారుతున్న రహదారులపై ప్రయాణాలు చేయొద్దు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**మహా ముత్తారం ఆగస్టు 19( జనం సాక్షి) :** వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ప్రజలు నీరు పారుతున్న రహదారులపై ప్రయాణాలు చేయకుండా పటిష్ట నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.

వార్త మెయిన్ 7లో

## కాశీబుగ్గ ప్రాంతంలో క్లినిక్‌లలో తనిఖీలు

- **ఎల్ఐసీ ఏజెంట్‌గా చేస్తూ డాక్టర్ బోర్డు.. ఆర్ఎంపీ అసిసోయేషన్ ప్రెసిడెంట్ అంటూ ఇష్టారీతిన వైద్యం**
- **ఆంటీ బయోటిక్స్, స్టేరోయిడ్స్, మలేరియా ఇంజెక్షన్స్ స్వాధీనం**
- **మరో వ్యక్తి ఎక్స్‌రే టెక్నిషియన్ ఎంబీబీఎస్ డాక్టర్!**

వార్త మెయిన్ 7లో

## భూ సమస్యల పరిష్కారంలో సర్వేయర్లదే కీలక పాత్ర

- **పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలి**
- **మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 19 (జనంసాక్షి) :** రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025 రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడంలో సర్వేయర్లదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2వ బ్యాచ్ లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమానికి భూ కొలతల శాఖ అధికారి శ్రీనివాస్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చట్టాన్ని ప్రవేశపెట్టి రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించిన జరిగిందని, ఈ దరఖాస్తులను రికార్డులతో సరిచూచి క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, ఈ ప్రక్రియలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని తెలిపారు. 1971లో ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో భూ రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఇనాం, సీలింగ్ చట్టం ప్రవేశపెట్టి ఒకే సర్వే నెంబర్ లో పెద్ద మొత్తంలో భూ విస్తీర్ణం కలిగిన భూస్వాముల నుండి 10 ఎకరాలు సీలింగ్ చట్టం క్రింద తీసుకోవడం జరిగిందని తెలిపారు. టేనేంట్ యాక్ట్ క్రింద భూస్వాముల నుండి లీజుకు తీసుకుని సాగు చేస్తున్న కౌలుదారుకు హక్కు కల్పించి సీలింగ్ నుండి పట్టా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఒకే సర్వే నెంబర్లు పట్టా, సీలింగ్, మిగతా 11లో..

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**చిట్యాల ఆగస్టు 19 (జనంసాక్షి):** మండల కేంద్రంలో బుర్ర రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మంగళవారం చిట్యాల సిఐ దగ్గు మల్లేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిధర్ రెడ్డి,మృతుని కుమారులు చక్రపాణి (ఆంధ్రప్రభ రిపోర్టర్), దేవేందర్ (హెూంగార్డ్,) కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికొండ రవి కిరణ్ ,మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్, చెక్క నరసయ్య, రేగొండ మండలం ఉపాధ్యక్షులు శివకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బుర్ర రఘు, నాగరాజు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ ఆధ్వర్యంలో 21న వాహనాల వేలం



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 19 (జనంసాక్షి) :** డివిజన్ కేంద్రంలోని ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఈనెల 21న జనగాం జిల్లా ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ వారి ఆదేశాల మేరకు వాహనాల వేలం పాట ఉంటుందని ప్రొబిషన్అండ్ ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కేసులలో పట్టుబడి నటువంటి 4 వాహనాలకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహి ంచడం జరుగుతుందన్నారు. ఆసక్తి గలవారు వేలం పాటలలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

## మంత్రి సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సింగపురం ఇందిరా



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు16 (జనంసాక్షి) :** దేవాదాయ, అటవీ శాఖ మంత్రి, ఓరుగల్లు రుద్రమ్మ కొండ సురేఖకు ఆమె నివాసంలో స్టేషన్ ఘన్పూర్ కాంగ్రెస్పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా మంగళవారం రోజున కొండ సురేఖకు జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా సింగపురం ఇందిరా మాట్లాడుతూ30పైగా సంవత్సరాల రాజకీయప్రస్థానం ఎన్నో ఒడిదుడుకులు, కష్టాలు, అవమానాలు నమ్ము కున్న సిద్ధాంతం కోసం, నాయకుని కోసం పదవులను సైతం లెక్కచేయని నైజం కొండ సురేఖదని అన్నారు. ప్రజల కష్టాలు,నష్టాలు తెలిసినవ్యక్తి,ఒక బీసీ బిడ్డగా , సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిగా రాష్ట్ర ప్రజలందరికీ సుపరిచితురాలు ఈ రోజు పుట్టినరోజు జరుపుకుంటున్న అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆయురారోగ్యాలతో ఉండి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపు కోవాలని ,స్టేషన్ ఘన పూర్ నియోజకవర్గ ప్రజలందరి తరుపున హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

## ఈ ప్రాంత అభివృద్ధికి సేవలు అందించాలి



**కొత్తగూడ ఆగస్టు 19 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో పని చేస్తున్న అధికారు లు స్వతంత్ర దినోత్సవం సందర్భం గా ఉత్తమ సేవలు అందించినం దుకు గాను ఉత్తమ అవార్డులు రావడం జరిగింది.ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తరపున విద్యుత్ మండల అధికారి సురేష్, వార్డెన్ భాగ్యమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతూ సత్కరిం చారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర నాయకులు తాటి సుదర్శన్,జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేష్ వాసం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గట్టి సుధాకర్,జిల్లా శంకర్,ప్రశాంత్ పాల్గొన్నారు

# సీపీఎస్ రద్దు చేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

- **పిఆర్టియు ప్రధాన కార్యదర్శి శ్రీహరి**




**నడికూడ, ఆగస్టు 19 (జనంసాక్షి):** కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ ఒకటిన హైదరాబాదులోని ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద తలపెట్టిన పీఆర్టీయూ టీఎస్ మహా ధర్నా గోడపత్రికను నడికూడ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఫలిత శ్రీహరి మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు పాలించి సీపీఎస్ రద్దు చేయలేక ఉద్యోగులను మోసం చేసిందని నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీపీఎస్ను రద్దు చేస్తామని మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్ విధానం 2004 సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి అమల్లోకి వచ్చిందని దానిని విద్రోహ దినం గా పాటిస్తూ దశాబ్ద కాలంగా ఉద్యమాలు చేస్తున్నామని వచ్చే సెప్టెంబర్ ఒకటవ తేదీ న ఇందిరా పార్కు వద్ద పీఆర్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్ర మాన్ని చేపడుతున్నా మని అందరూ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో నల్ల దుస్తులతో పాల్గొని నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు.30 ఏండ్లుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవి విరమణ పొందితే షేర్ మార్కెట్ల పై ఆధారపడిన అసంబద్ధమైన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వం ఏర్పడగానే రద్దు చేస్తామని తెలిపారని ఆ మాట నిలబెట్టుకోవాలని కోరారు. ఐదు సంవత్సరాలు ప్రజాప్ర తినిధిగా కొనసాగితే పెన్షన్ హక్కు ఉన్నప్పుడు,30 ఏండ్లు ప్రభుత్వానికి ప్రజలకు సేవ చేస్తే పెన్షన్ హక్కు లేకపోవడం విచారకరమన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఏకీకృత పెన్షన్ సిస్టమ్ అని యుపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టిందని రెండు కూడ లోపభూయిష్టంగా ఉన్నాయని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి తీరాలని డిమా ండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేంతవరకు ఉద్యమిస్తూనే ఉంటా మని తెలిపారు. ప్రతి ఒక్కరు ఒకటవ తేదీ రోజు సెలవు పెట్టి మహాధర్నాలో నల్ల దుస్తులతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహా ధర్నా కార్యక్రమానికి టీచర్స్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి, ఏఐఎఫ్టీవో జనరల్ సెక్రెటరీ సిఎల్ రోస్ వస్తున్నారన్నారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పిఆర్టియు నడికూడ మండల శాఖ ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల సతీష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గొట్టేముక్కుల శ్రీనివాస్ రెడ్డి, మోడం రాజేందర్ బాబు, నన్నేసాహెబ్, రాష్ట్ర బాధ్యులు బూరుగు శంకర్, బాలాజీ, జిల్లా బాధ్యులు శరత్ గౌడ్, విశ్వేశ్వర్, మండల శాఖ కార్యదర్శి ప్రేమానందం, ఉపాధ్యా యులు శివకుమార్, నగేష్, నరసింహారెడ్డి రవీందర్ జగదీశ్వర్ ప్రకాష్ రావు రజనీకాంత్ శ్రావణ్ కుమార్ రాజన్న, స్నేహ, శ్రీదేవి, జ్యోత్స్న ,సునీ త,శ్రీనివాస్, సాంబ రాజు,రాజకుమార్, రాజు నాయక్,కృష్ణ, రాజేష్, జయేందర్, రాంబాబు, నాగరాజు, లావణ్య,జయ,శారద, సుమలత, ఉదయ్ కుమార్, పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ నాగిరెడ్డికి పితృవియోగం

- **అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి**



**పాలకుర్తి, ఆగస్టు 19(జనంసాక్షి):** మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి తండ్రి రామయ్య మంగళవారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతి చెందగా, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సందర్శించి. మృత దేహంపై పూలమాలవేసి నివాళ్లర్పించారు. అనంతరం రామయ్య అంత్యక్రియల్లో పాల్గొన్న దయాకర్ రావు పాడే మోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మంచి వ్యక్తిగా రామయ్యకు పేరుందని అన్నారు. అటువంటి వ్యక్తి మృతి చెందడం అటు గ్రామానికే కాకుండా ఇటు బీఆర్ఎస్ పార్టీకి కూడా తీరనిలోటన్నారు. అంత్య క్రియల్లో దేవస్థానం మాజీ చైర్మన్ రాంచంద్రయ్య శర్మ, బీఆర్ఎస్ నాయకులు పసునూరి నవీన్, ఐలయ్య. గుగులోతు పార్వతీ, పుస్కూరి శ్రీనివాసరావు, కారుపోతుల వేణు, మాటూరి యాకయ్య, కారుపోతుల వెంకటయ్య, బొమ్మగాని కొమురయ్య, గుగులోత్ పార్వతి, లావుడ్యా దేవా, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు హాజరై నాగిరెడ్డిని ఓదార్చారు.

## కేజీబీవీలో అతిథి పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



**కొత్తగూడ ఆగస్టు 19 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని కొత్తగూడ (పోలారం)కేజీబీవీ పాఠశాల లో ఒక హిందీ అతిథి తాత్కాలిక పోస్టుకు మహిళ ఉపా ధ్యాయుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కొత్తగూడ ఎంఈ ఓ గుమ్మడి లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. కేజీబీవీ నిబం ధనల మేరకు ఈ విద్యా సంవత్సరానికి అతిథి తాత్కాలికసిఆర్టిగా పనిచేయాల్సి ఉంటుం దన్నారు.చివరి తేదీ ఈ నెల 22 ఉదయం 9. గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కేజీబీవీ పోలారం పాఠశాలలో ఆసక్తి కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవ లన్నారు.మెరిట్ ప్రాతిపదికన అభ్యర్థిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

## బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**చెన్నారావుపేట, ఆగస్టు 19 (జనంసాక్షి):** బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎల్లాయగూడెం మాజీ ఎంపిటిసి భూక్య రమాబాయి మైబూసింగ్ రాథోడ్ పంపిణీ చేశారు. మండలంలోని చెరువు కొమ్ము తండ గ్రామానికి చెందిన భూక్య విజయ్ కు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.22 వేలు మంజూరయ్యాయి. ఆ చెక్కును మంగళవారం బాధితుడికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు వస్రం నాయక్, పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి

- **సిఐటియు జిల్లా నాయకులు గుర్రం దేవేందర్**



**చిట్యాల ఆగస్టు 19 (జనంసాక్షి):** ఆశ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు గుర్రం దేవేందర్ ,ఆశా వర్కర్స్ మండల అధ్యక్షురాలు రాధిక అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఒడితల పిహెచ్సి ముందు తమ సమస్యలను పరిష్కరించాలని ఆశ వర్కర్స్ ధర్నా నిర్వహించి మెడికల్ ఆఫీసర్ మౌనికకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా వర్కర్లకు సకాలంలో వేతనాలు చెల్లించాలని కోరారు.ఫిక్స్ వేతనం 18000 నిర్ణయించి పిఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలి. ప్రతి సంవత్సరం 20 రోజుల వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని, ఆరు నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలని అన్నారు .అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు రూ 50 లక్షలు ఇన్సూరెన్స్ ఇస్తామని, అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్, ప్రమోషన్లు కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చిందని అన్నారు. అయినా ఈ హామీలు నేటికీ అమలు కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశలు సుమలత, లక్ష్మి, విజయ ,స్వప్న, సరోజన, కమల ,రజిత, కృష్ణవేణి, పాల్గొన్నారు.

## మా జీవనోపాధి లూయిస్ జాక్విస్



**బచ్చన్నపేట ఆగస్టు 19 ( జనం సాక్షి):** ప్రపంచంలోనే ఫోటోలు తీయడంలో కోట్లాదిమంది జీవనోపాధి పొందుతున్నారంటే కెమెరా సృష్టికర్త లూయిస్ జాక్విస్ మాండ్ ఠాగూర్ అని బచ్చన్నపేట మండల ఫోటోగ్రాఫర్ల అధ్యక్షు లు సూత్రమే రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కమిటీ ఉపాధ్యక్షులు రాపల్లి సదానందం. కార్యదర్శి నీల కుమార స్వామి. ఆర్గనైజర్ మచ్చ సతీష్ కుమార్. గౌరవ అధ్యక్షులు రాపెల్లి శాంతయ్య సభ్యులు మంగళపల్లి నరసింహులు. కర్రే నరేష్. రాపల్లి శివ .వేముల గణేష్ .గొల్లపల్లి సిద్దేశ్వర్ పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో 186 ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు

**భూపాలపల్లి, ఆగస్టు 19 (జనంసాక్షి):** ఫోటో కెమెరా టెక్నాలజీని అభివృద్ధి చేసి, ఫోటోగ్రఫీ సాంకేతికతను , కళను ప్రపంచానికి తెలియజేసిన లూయిస్ మాండే డాగురే జన్మదినాన్ని ప్రపంచ 186 ఫోటోగ్రఫీ దినోత్సవంగా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకోవడం జరుగుతుంది. ఇందులో భాగంగా జయశంకర్ జిల్లా భూపాలపల్లి మండల ఫోటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో జయశంకర్ సెంటర్ లో జిల్లా మాజీ అధ్యక్షులు ఎండి. రఫీ , మండల అధ్యక్షులు కార్కురి సతీష్ ఆధ్వర్యంలో జయశంకర్ విగ్రహానికి, డాగురే చిత్రపటానికి , పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. అనంతరం ఎండి. రఫీ , కార్కురి సతీష్ మాట్లాడుతూ డాగురె సృష్టించిన ఫోటోగ్రఫీ టెక్నాలజీ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా కొన్ని కోట్ల మంది నిరుద్యోగులు , ఈ ఫోటోగ్రఫీ రంగాన్ని ఆధారం చేసుకొని జీవనాన్ని కొనసాగిస్తూ, ఆర్థికంగా నిలదొక్కు కుంటూ, కుటుంబాలను పోషించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఒక ఫోటో ఎన్నో జ్ఞాపకాలను సజీవంగా ఉంచుతూ, తరతరాలకు అందిస్తుంది, ఫోటోగ్రఫీ ద్వారా ఎన్నిరం గాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా, ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్ర మానికి ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగు రవీందర్, మండల



కోశాధికారి కార్కురి శ్రీనివాస్ , సీనియర్ ఫోటోగ్రాఫర్ రాచర్ల సుధాకర్, శ్రీరాముల రమణ, కోరే సదానందం, అడ్డగట్ల శ్రీనివాస్, దిడ్డి సత్యం,మాదాసి శ్రీనివాస్, మాదాసి సతీష్, మనీషా శ్రీనివాస్, నేరేళ్ల శ్రీనివాస్, ఆముదాల మహేందర్, కన్నం కుమార్, బండ మోహన్, కిషోర్,సుమన్, మనోహర్, పూర్ణచందర్, భాస్కర్, రాజు, శ్రీకాంత్, సురేష్, వెంకటేష్, కళ్యాణ్, శ్రీనివాస్, అనిల్,రాకేష్, శ్రీధర్, రాజేష్, వినయ్, మధు, శ్రీకాంత్, పాల్గొన్నారు.

# గుంతల మయంగా మారిన జాతీయ రహదారి

- **వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం... ఆదమరిస్తే అంతే**
- **గుంతల రోడ్డుపై ప్రయాణంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**

**మంగపేట, ఆగస్ట్ 19(జనంసాక్షి):** గత సోమవారం ఉదయం నుండి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి సైతం 163 జాతీయ రహదారి అంతా గుంతల మయంగా మారిపోయింది. ముఖ్యంగా మండలంలో కమలాపురం నుండి రాజుపేట వరకు జాతీయ రహదారి అంతా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి.ఈ జోరు వానలో వాహనదారులు ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. నిత్యం ఈ జాతీయ రహదారి వెంట వేలాది వాహనాలు రవాణా, ఇతరత్రా ప్రయాణాలు చేస్తుంటారు. కానీ ఈ భారీ గుంతలు వలన ఈ క్షణంలో ఏం జరుగుతుందో అని భయపడుతూ ప్రయాణించిన పరిస్థితి వచ్చిందని వాహనదారులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. నిత్యం ఈ మార్గంలో ఏదో ఒకచోట వాహనాలు ప్రమాదాలకు గురిఅవుతూనే ఉన్నాయి. కానీ ఈ విషయ



ంపై అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు అని వాహనదారులు మండిపడుతున్నారు. వర్షాకాలంలో కురుస్తున్న భారీ వర్షాలకు మరింత ప్రమాదకరంగా గుంతలు మరింత పెద్దగా మారాయని ఈ విషయంపై సంబం ధిత అధికారులు చూసిచూడట్టు వ్యవహరిస్తూ ఉండటం సరైన పద్ధతి కాదని వాహనదారులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రమాదకరంగా ఉన్న గుంతలను మరమ్మతులు చేసి వాహనదారులు సురక్షితంగా ప్రయాణించే విధంగా శాశ్వత పరిష్కారం చూపాలని వేడుకుంటున్నారు.

# జిఎం కార్యాలయానికి వచ్చిన ఫైళ్లను త్వరగా పరిష్కరించాలి

- **ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి**

**భూపాలపల్లి, ఆగస్టు 19 (జనంసాక్షి):** సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ అవగాహన సమావేశాలలో భాగంగా ఏరియా వర్క్ షాప్, సింగరేణి హాస్పిటల్ , జిఎం ఆఫీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో భూపాలపల్లి ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని డిపార్ట్మెంట్లకు సూచించారు. ఏరియా వర్క్ షాప్ లో కొన్ని సమస్యలు ఉన్నాయని,వాటిని త్వరలోనే పరిస్కరిస్తాను అని తెలిపారు,హాస్పిటల్‌కి ఏ ఉద్యోగి వచ్చిన,వారి కుటుంబ సభ్యులు వచ్చిన,వారికి త్వరగా వైద్యం అందేలా చూడాలి అని సూచించారు. ఉద్యోగికి త్వరగా వైద్యం అందడం ద్వారా, కోలుకొని ఉత్పత్తిలో భాగస్వామ్యం అవుతారు అని తెలిపారు. జిఎం ఆఫీస్‌కి వచ్చిన ఉద్యోగి యొక్క ఫైళ్లను త్వరగా పరిష్క రించే దిశగా కృషి చేయాలని తెలిపారు .ఉద్యోగులు గైర్ హాజరు తగ్గించాలని విధులకు రాని ఉద్యోగులను ఉద్యోగులను సంస్థ లో నుంచి తొలగించే ప్రక్రియ కొనసాగుతుందని కావున ఎలాంటి వారినైనా సంస్థ ఉపేక్షించబోదని తెలిపారు ఉద్యోగులు తెలిపిన సలహాలు సూచనలను వెంటనే అమలయ్యేలా కృషి చేస్తానని



తెలియజేశారు.కావున ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేసి ఏరియాను ముందుకు తీసుకుపోవాలని ఆయన కోరారు, ఈ సమావేశంలో క ఎస్ ఓ టు జిఎం. కవీంద్ర, ఎ జీఎం ఐఈడి జోతి, ఎ జీఎం ఈఎం, మాల ఎర్రన్న, డీజీఎం క్వాలిటీ, కృష్ణ ప్రసాద్, ఏరియా సేఫ్టీ అధికారి ప్రసాద్, ఫైనాన్స్ రాజేశ్వర్ ,ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి. ఏరియా పార్చేస్ అధికారి, ప్రదీప్,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్,మురళీమోహన్,సీఎంఓఐ ప్రెసిడెంట్. నజీర్, సంక్షేమ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు, ఏఐటియుసి నాయకులు రవి, ఐఎన్‌టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు ,బి.మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.

# టేకులగూడెం వంతెన మూసివేత

- **ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలను అనుసంధానించే జాతీయ రహదారి 163 పై గల**
- **జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.**

**ములుగు ప్రతినిధి,ఆగష్టు 19(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ములుగు జిల్లాలోని గోదావరి నది పరివాహక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ములుగు జిల్లా ఎగువ భాగం నుండి గోదావరి నదికి వరద ఉధృతి పెరిగినందున తెలంగాణ మరియు చత్తీస్ ఘడ్ రాష్ట్రాలను అనుసంధానించే జాతీయ రహదారి 163 పై పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకులగూడెం శివారులో గల రేగుమాగు వాగు పొంగి టేకులగూడెం వంతెన మీదుగా వరద నీరు ప్రవహిస్తున్నందున, వరద ఉధృతి



తగ్గేవరకు ఇట్టి వంతనపై ప్రయాణాలను నిషేధిస్తున్నామని, వంతెన ముఖద్వారం వద్ద బారికేడ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. కావునా సరిహద్దు గ్రామాల ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే పోలీసు వారి సహాయం తీసుకోవాలని సూచించారు. ఇరు రాష్ట్రాల ప్రజలు ఒకవేళ ప్రయాణం చేయాల్సి వస్తే భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం మీదుగా ప్రయాణం చేయాలని సూచించారు.

# ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 19 (జనంసాక్షి):** చిల్పూర్ మండలకేంద్రంలో చిల్పూర్ గుట్ట బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ మంగళవా రం పురస్కరించుకొని శ్రీ స్వామి వారికి అష్టదళ పాద పద్మారాధన పూజ బంగారు పద్మాల తో అంగరంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వహించడం జరిగిం ది. ఈ కార్యక్రమానికి దేవాలయచైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు- కిరణ్మయి దంపతులు 516 రూపాయలు చెల్లించి అష్ట దళపాద పద్మారాధన సేవలో పాల్గొని పూజ జరిపిం చుకున్నారు. వివిధ గ్రామాల నుండి,పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్ర మంలో ఆలయ చైర్మన్ పొట్ల పల్లి శ్రీధర్ రావు, కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న,ఆలయ ధర్మ కర్తల మండలి సభ్యులు వేముల వెంకటేశ్వర్లు,గణగోని రమేశ్, సూపరిండెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమా చార్యులు రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, రాజశేఖర్,మహేష్, కృష్ణ పాల్గొన్నారు.

# నేలకొరిగిన భారీ వృక్షం

- **కటింగ్ మిషన్ల సహాయంతో తొలగించిన రెవెన్యూ సిబ్బంది**



**మంగపేట, ఆగస్ట్ 19 (జనంసాక్షి):** మండల వ్యాప్తంగా సోమవారం ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షానికి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గల భారీ వృక్షం నేలకొరిగింది. సోమవారం మండల వ్యాప్తంగా కురిసిన కుంభవృష్టి ధాటికి తహసిల్దార్ కార్యాలయంలోని భారీ వృక్షం నేలకొరిగిందని ఎవరికి ఇటువంటి అపాయం జరగలేదని వారు తెలిపారు. అనంతరం భారీ వృక్షాన్ని కటింగ్ మిషన్ల సహాయంతో తొలగించినట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఏసుపాదం తెలిపారు.

# సీపీఎస్‌ను వెంటనే

## రద్దు చేసిపాత పింఛన్ పునరుద్ధరించాలి

- **పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు గీరెడ్డి ప్రమోద్ రెడ్డి**



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 19 (జనంసాక్షి) :** సీపీఎస్ ను వెంటనే రద్దు చేసి,పాత పింఛన్ పునరుద్ధ రించాలని పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు గీరెడ్డి ప్రమోద్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ లో నిర్వహించ తలపెట్టిన మహాధర్నా పోస్టర్లను డివిజన్ కేంద్రంలోని ఎంఆర్సి కార్యాలయం ఎదుట విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అజెండాలో సిపిఎస్ ను రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని, అట్టి వాగ్దానాన్ని తక్షణమే నెరవేర్చా లని కోరారు. ఈ ధర్నాకు మండలంలోని ఉద్యోగులు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వంగ రఘు, ఎంఈఓ కొమురయ్య, హెచ్ఎం సంపత్, రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షుడు కె ప్రకాశం,ఎ భాస్కర్ రెడ్డి, మురళి, వెంకటేశ్వర్లు,రాగమని శైలజ,చంద్రశేఖర్ రెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

## కాటారంలో అంబేద్కర్ చౌక్‌లో ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**కాటారం, ఆగస్టు 19, (జనంసాక్షి):** ప్రపంచ ఫోటోగ్రఫీ డే పురస్కరించుకొని కాటారం మండలం కేంద్రంలో ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్ రే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుమ్మడి సందీప్ మాట్లాడుతూ అందమైన జ్ఞాపకాలను, తీయటి అనుభూతులను, సుమధుర మైన జ్ఞాపకాలను, వివిధ ఘటనలను సన్నివేశాలను వెలకట్టలేని దృశ్యాలను 10 కాలాలపాటు పదిలంగా ఉంచేదే ఫోటో అని పేర్కొన్నారు.సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తోట మాధవ్, ప్రధాన కార్యదర్శి బుల్లెద్ల రాజబాబు, కోశాధికారి నారా నరేందర్ , సభ్యులు మేకల రమేష్, రాజేశ్వరి, లక్ష్మి, పుష్పలత, ఇనుగుల ప్రకాష్, శ్రావణ్, నల్లవేణి దేవేందర్, ధనుంజయ్, శ్యామ్, దినేష్, ప్రసాద్, సుమన్ పాల్గొన్నారు.

## పశువులను రోడ్లపై వదిలితే కఠిన చర్యలు

**కాళేశ్వరం , ఆగస్టు 20 (జనంసాక్షి):** పశువులను రోడ్లపై వదిలితే కఠిన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఎస్సై జి.తమాషా రెడ్డి పేర్కొన్నారు.పశువుల యజమానులు తమ పశువులను వదలడంతో రాత్రి వేళలో రోడ్లపై పడుకోవడం వల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారని, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని, భారీ వాహనాల రాకపోకలతో పశువులు మృతి చెంది నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని అన్నారు .పశువుల యజమానులకు నోటీసు ఇచ్చామని అన్నారు. పశువులు రోడ్లపై రాకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని లేదంటే గ్రామపంచాయతీ, పోలీస్ సమన్వయంతో యజమానులకు జరిమానా విధించడమే కాకుండా, పశువులను గోశాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు.



## తాడిచర్ల 108అంబులెన్సు తనిఖీ

- జిల్లా వైద్యధికారి మధుసూదన్



**మల్హార్, ఆగష్టు 19(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల 108 అంబులెన్స్ ని భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా వైద్యధికారి మధుసూదన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అందులో ఉన్నటువంటి మెడికల్ ఈక్యుమెంట్స్, వర్కింగ్ కండిషన్,మెడికల్ స్టాక్ వెరిఫై చేశారు.రికార్డ్స్ అప్డేట్ చెక్ చేశారు.వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి తీసుకోవలసినటువంటి జాగ్రత్తల గురించి అత్యవసర సేవలలో ఎటువంటి నిర్లక్ష్యం వహించే రాదని సిబ్బందికి తగిన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో 108 జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్,రేగొండ మెడికల్ ఆఫీసర్ హిమబిందు,ఎం సిహెచ్ఓ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## సదర్మాట్ ఆనకట్ట పరిశీలన

**ఖానాపూర్ ఆగస్టు 19 (జనంసాక్షి):** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సదర్మాట్ నీటి మట్టాన్ని తాసిల్దార్ సుజాత రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నది పరివాహక ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు భారీ వరద నీరు నదులలో చేరుతున్న దృష్ట్యా జాలర్లు, పశువుల కాపరులు, రైతులు నది పరివాహక ప్రాంతాలకు వెళ్లకూడదని సూచించారు. అలాగే పరిసర ప్రాంతాలలోని వాగులను సైతం పరిశీలించారు.



## నమ్ముకున్న కార్యకర్తలను కాపాడుకుంటా

- స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించుకుంటా
- అక్రమ కేసులకు బెదిరేది లేదు
- త్వరలోనే దేవరుప్పులలో భారీ బహిరంగ సభ
- కాంగ్రెస్ అసమ్మతినేత పెద్ది కృష్ణమూర్తి గౌడ్



**పాలకుర్తి, ఆగస్టు 19 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని, కాంగ్రెస్ అసమ్మతి నేత, దేవరుప్పుల మండల పిఎసిఎస్ డైరెక్టర్.పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అన్నారు, ఆదివారం మండల కేంద్రంలోని ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూరానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తలను పోటీలో నిలిపి. వారిని గెలిపించుకుంటానని అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గెలుపు కోసం ఎలాంటి బెదిరింపులకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసి గెలిపించుకున్నామని,ఎవరైతే కాంగ్రెస్ పార్టీ భూ స్థాపితం చేయాలని చూశారో, ఇవాళ అధికారం రాగానే మీచెంత చేరారని,పార్టీకోసం జెండా మోసిన కార్యకర్తలను హింసిస్తున్నారని, పేర్కొన్నారు, వాన కొండయ్య గుట్ట అభివృద్ధికి కోటి రూపాయలు మంజూరు చేయించారని చెబుతున్నారు కానీ, ఆ గుట్ట వెనకాల మైనింగ్ పనులకు పర్మిషన్ రద్దు చేయాలని అప్పుడు కొట్లాడినందుకేనా ఈ శిక్ష? అని ప్రశ్నించారు, మైనింగ్ పనులను ఆపినందుకు ఆ కాంట్రాక్టర్ నాకు కోటి ఇరవై లక్షల రూపాయలు జరిమానా విధించి ఒక పత్రం పంపించారని అన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్నందుకు నాపై పెట్టిన అక్రమ కేసులకు భయపడలేదని,కానీ మళ్ళీ ఇప్పుడు అడ్డగోలుగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుంటే పోలీసులు,రెవిన్యూ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు, పాలకుర్తి గడ్డ అంటేనే పోరాటాల గడ్డని,ఈ సంవత్సర కాలంలో నన్ను కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేశారో సమాధానం చెప్పలేదని,కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలను ఝాన్సీ రెడ్డి గుర్తించడం లేదని,నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉంటానని,రానున్న కొద్దిరోజుల్లో రెండు,మూడు వేల మందితో దేవరపుల మండల కేంద్రంలో భారీ బహిరంగ సభను పెట్టబోతున్నానని తెలిపారు.ఒకవేళ టికెట్ నాకు రాకున్నా వచ్చినా నన్ను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గెలిపించుకుం టామని, ఒకవేళ అధిష్టానం మళ్ళీ నన్ను కాంగ్రెస్ లో తీసుకుంటే పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయం చేయండి సారు వృద్ధురాలు వేడుకోలు

**కాసిపేట, ఆగస్టు 19( జనంసాక్షి):** నా భర్త భూమి నాది కాదు అంటు, నాకేం సంబంధం లేదని తప్పుగా ప్రచారం చేస్తు, నాపై దాడి చేసి ఇంట్లో నుంచి వెళ్లగొట్టి భూమిని లాక్కుంటున్నారని, నాకు న్యాయం చేయాలని జనుప మల్లమ్మ అనే వృద్ధురాలు ఆవేదన వ్యక్తం చేసింది. మంగళవారం కాసిపేట మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వృద్ధురాలు జనుప మల్లమ్మ తన కుటుంబ సభ్యులు, స్థానికులతో కలిసి తన ఆవేదన వ్యక్తం చేసింది. వృద్ధురాలు మాట్లాడుతూ కాసిపేట గ్రామ పంచాయతీ శివారులోని 213 సర్వే నెంబర్‌లో గల రెండు ఎకరాల భూమి తన భర్త భూమయ్య పేరు ఉండగా భర్త చనిపోవడంతో కొడుకు జనుప రాంచందర్ పేరుపై పత్రాలు చేసుకున్నారని అన్నారు. కొడుకు చనిపోవడంతో కోడలు జనుప అల్లిక నాపై దాడి చేసి నా ఇంట్లో నుంచి వెళ్లగొట్టిందని. వృద్ధురాలైన నన్ను కనీసం పట్టించుకోవడంలేదని, ఇంట్లోకి రానిస్త లేదని కన్నీరు మున్నీరయ్యారు. నా భర్త భూమి నాకు హక్కు ఉందని, కానీ కోడలు కొంత మందితో కలిసి నన్ను కొట్టి నా ఇంట్లోకి రానిస్తలేదన్నారు. మా భూమిని వేరే వాళ్ళతో కలిసి మొత్తం తీసుకోవాలని చూస్తుందని, భూమి మొత్తం తీసుకుంటే నేను ఎలా జీవించాలని ఆవేదన వ్యక్తం చేసింది. లంక లక్ష్మణ్, కుర్మ నర్సయ్య అనే గ్రామ పెద్ద మనుషులు నా తరుపును న్యాయం కోసం ఎవరు మాట్లాడినా వారిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. నన్ను ఎవరూ పట్టించు కోవడం లేదని, నాకు జీవన ఆధారం లేదని, దీని కారణంగా నా భర్తకు సంబం ధించిన భూమి విషయంలో సీనియర్ సిటీజన్ యాక్ట్ ప్రకారం అధికారులు నాకు న్యాయం చేయాలని వేడుకుంది. ఈ సమావేశంలో కూతురు గౌరి భాగ్య లక్ష్మి, గొడిసెల బాలయ్య, నిచ్చకోల పోషం పాల్గొన్నారు.



## నీటి ప్రవాహంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం

- కుటుంబ సభ్యులకు చెక్కు అందించిన మంత్రి జూపల్లి



**ఆదిలాబాద్ ప్రతినిది(జనంసాక్షి):** ఆదిలాబాద్ జిల్లా జైనాథ్ మండలం, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన లాండే దత్తు, సలక్ష్మణ్ గారు, 27.05.2025న భోరాజ్ మండలంలోని తరోడా వంతెనను దాటడానికి ప్రయత్నిస్తుండగా, అనుకోకుండా వచ్చిన తీవ్రమైన నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి దుర్మరణం చెందారు. ఈ విషాద సంఘటనపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వం ఈ అంశాన్ని సవివరంగా పరిశీలించి, రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బాధితుడి భార్య శ్రీమతి ఎల్ జ్యోతి రూ.5,00,000/- ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయంగా మంజూరు. ప్రభుత్వ వివిధ కార్యక్రమాల కోసం ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాకు వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావు అదిలాబాద్ జిల్లాకేంద్రంలో ఆయన చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తూ, ఈ ఆర్థిక సహాయం వారి జీవితంలో కొంత ఉపశమనాన్ని కలిగిం చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా , ఎంఎల్ఏ పాయల శంకర్, ఎంఎల్ఏ వెడమ బొజ్జు,లు ఉన్నారు.

## పంటలు నష్టపోయిన భూముల సర్వే వెంటనే చేయాలి

- సిపిఎం నాయకులు డిమాండ్



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 19 (జనంసాక్షి):** ఫైల్ నెంబర్2 జిల్లాలో భారీ వర్షాలు వల్ల నష్టపోయిన రైతుల పంట భూములను అధికారులు వెంటనే సర్వేలు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండలంలోని పలు గ్రామాల్లో ప్రాణహిత నది పరివాహ ప్రాంతాల్లో పంట నష్టపోయిన గ్రామాలైన వెంకట్రావుపేట్,లక్ష్మీపూర్, టోకిని గ్రామాలను ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట శ్రీనివాస్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ అధికారులు ఎప్పటికప్పుడు పంట నష్టం సర్వేలు చేయకపోవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన భూములకు ఎకరాకు రు.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జాడి మల్లయ్య పాల్గొన్నారు.

## పెన్షన్ విద్రోహదినం పోస్టర్ల విడుదల




**బెల్లంపల్లి, ఆగష్టు 19, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని హై స్కూల్లో మంగళవారం పిఆర్టీయూ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహదినం పోస్టర్లను విడుదల చేశారు. పిఆర్టీయూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నెన్నెల పిఆర్టీయూ శాఖ ఆధ్వర్యంలో పోస్టర్లను విడుదల చేసినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో నెన్నెల కాంప్లెక్స్ ఇంచార్జి హెచ్ఎం జయ, మండల అధ్యక్షుడు కోడూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బొమ్మెన మల్లాగౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సౌల్ల శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా క్షయనియంత్రణ అధికారికి గౌరవ అవార్డు



**ఆదిలాబాద్ ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లా క్షయనియంత్రణ అధికారి డాక్టర్ సీ సుమలతకు ఆమెచేస్తున్న సేవలకు గానూది ట్యూబర్క్యూలోసిస్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ, హైద్రాబాద్ వారి ఆధ్వర్యములో డా. కాన్వాల్ చందర్ మెమోరియల్ ఒరేషన్ అవార్డును అందుకున్నారుఇందులో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆధ్వర్యములో డా. సి సుమలతకు అవార్డుప్రదానం చేసి సన్మానించా రు. కార్యక్రమములో రిమ్స్ సంచాలకులు డా. రాథోడ్ జైసింగ్ గారు, ఆదిలాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్ గారు, డా. సాయి ప్రియా మెడికల్ ఆఫీసర్ బండారు కృష్ణ, రఘురాం, ప్రమోద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## డైరెక్టర్‌ను సన్మానించిన వెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు



**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 19 (జనంసాక్షి):** పట్టణంలోని అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల ఉద్యోగ విరమణ చేయబోతున్న సింగరేణి ఇఅండ్ఎం డైరెక్టర్ సత్యనారాయణ దంపతులను ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో కమిటి సభ్యులు చేసిన కృషి అభినందనీ యమన్నా రు. దేవాలయంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఉద్యోగ విరమణ అయినప్పటికీ ఆలయ అభివృద్ధిలో అన్ని విధాలు గా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ జి.ఎం. ఎం.శ్రీనివాస్ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కృష్ణ, కుమారస్వామి, భక్తులు పాల్గొన్నారు.

## రోడ్లకు మరమ్మత్తులు చేయించిన రాజేష్

**బెల్లంపల్లి, ఆగష్టు 19, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం గొల్లపల్లి గ్రామంలో మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశానుసారం గ్రామ కమిటీ అధ్యక్షుడు తమ్మినవేణి రాజేష్ సొంత ఖర్చులతో రోడ్లకు మరమ్మత్తులు చేయించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గొల్లపల్లి గ్రామంలోని రోడ్లన్ని గుంతలు పడి ఆటోలు, బస్సులు, బైకులు వెళ్ళడానికి ఇబ్బందికర పరిస్థితి ఏర్పడటంతో సొంత ఖర్చుతో 20 ఎంఎం కంకర తెప్పించి, పంచాయతీ కార్యదర్శి సాయి తేజతో మాట్లాడి పంచాయతీ సిబ్బందితో గుంతలను పూడ్పించి రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు చేయించారు. సొంతఖర్చుతో రోడ్డుకు మరమ్మత్తు చేయించిన రాజేష్‌ను గ్రామస్తులు అభినందించారు.

## ఆర్కేపీలో వరల్డ్ ఫోటోగ్రఫీ డే వేడుకలు



**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 19 (జనంసాక్షి):** పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా యూనియన్‌లో ఉన్న పలు సమస్యలపై సభ్యులు చర్చించారు.ప్రస్తుత కమిటీ పదవీకాలం ముగియడంతో కొత్త కార్యవర్గాన్ని ఏకాభిప్రాయంతో ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా చంద్రగిరి కుమారస్వామి (సెలెక్ట్‌స్టూడియో), ప్రధాన కార్యదర్శిగా బండి అరుణ్‌కుమార్ (కార్తికేయ డిజిటల్), కోశాధికారిగా మస్కం స్వామి (శ్రీచక్ర స్టూడియో) ఎన్నికయ్యారు. అనంతరం కొత్త కమిటీ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ డే సందర్భంగా కేక్ కటింగ్ చేసి సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గోక శ్రీనివాస్, ఏరవేన రవీందర్, ఎరవెల్లి శ్రీనివాస్, శీలం నాగేందర్, సతీష్, బానేష్, స్వామిగౌడ్, జి.శ్రీనివాస్, సందాని, సుభాష్, సాయి సింగ్, శేఖర్, సాయికుమార్, సదానందం, వెంకటేష్ పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన సిపి



**నస్పూర్ (జనంసాక్షి):** నస్పూర్ పోలీస్ స్టేషను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం రోజున ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.స్టేషన్ భౌగోళిక పరిస్థితులు,సిబ్బంది పనీతీరు,స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు,గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి రికార్డ్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీయడంతో పాటు నేరాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొన్నారు.రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచనలు చేశారు.సిపి వెంట మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్,మంచిచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్ కుమార్,సిసిసి నస్పూర్ ఎస్ఐ ఉపేందర్ రావు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి



**నస్పూర్(జనంసాక్షి):** వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతులు తప్పకుండా తీసుకోవాలని నస్పూర్ ఎస్ఐ.ఉపేందర్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ నెల 27న వినాయక చవితి పండుగ సందర్భంగా సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు జరుపుకోవాలనుకునేవారు పోలీస్ శాఖ నుండి తప్పకుండా అనుమతులు తీసుకోవాలని,నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. ఆన్ లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన పూర్తి సమాచారం https://policeportal.tspolice.gov.in/index.htm ఆన్ లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో పూర్తి వివరాలు పొందుపరచాలని తెలిపారు.ఆన్ లైన్ ద్వారా వివరాలు వీలుకాని సందర్భంలో పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. పర్యావ రణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధా న్యత ఇవ్వాలని తెలిపారు.ఎలాంటి అత్యవసర సమయంలోనైనా నస్పూర్ పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని వెంటనే డయల్ 100కు సంప్రదించాలని తెలియజేశారు.

## ఆవడంలో టీఎల్ఎం మేళా




**బెల్లంపల్లి, ఆగష్టు 19, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం ఆవడం హై స్కూల్లో మంగళవారం టీఎల్ఎం మేళాను ఎంఈఓ చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎల్ఎం మేళా వల్ల విద్యార్థులకు విద్యా బోధన చేయడానికి సులువుగా ఉంటుందని అన్నారు. టీఎల్ఎం మేళాలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాజ్యలక్ష్మి, నెన్నెల హై స్కూల్ హెచ్ఎం చంద్రశేఖర్, డిఆర్పీ ఖాదర్, ఆర్పీలు, సీఆర్పిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

- మాజీ ఎంపీటీసీ స్వాతి రవి నాయక్




**గూడూరు,ఆగస్టు19(జనంసాక్షి):** ఇటీవల గూడూరు మండలం దామరవంచ గ్రామానికి చెందిన ససుప చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందాగా మంగళవారం మాజీ ఎంపీటీసీ స్వాతి రవినాయక్ వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని, అధైర్య పడవద్దని భరోసాను కల్పించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు గాదె నరసింహారెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ వెంకట్ రెడ్డి,పొన్నం మల్లేష్,గుండ్రపల్లి నరేష్, మాజీ ఉపసర్పంచ్ వీరన్న, భాషిపాక నరేష్,మోతిరామ్, ఈసం హరీష్,లక్ష్మయ్య, పాల్గొన్నారు.

## 2వ రోజు కొనసాగిన ఎమ్మెల్యే దీక్ష



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 19 (జనంసాక్షి):** ఫైల్ నెంబర్1కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు చేస్తున్న నిరవధిక నిరాహార దీక్ష మంగళవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. జీవో నెంబర్ 49ని రద్దు చేయాలని, అలాగే కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాను ఫారెస్ట్ కన్జర్వేషన్ రిజర్వు టైగర్ జోన్ ప్రాంతంగా ప్రకటించాలని ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే హరీష్ బాబు నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ఎమ్మెల్యే దీక్షకు నియోజకవర్గంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున హాజరై సంఘీభావం ప్రకటించారు.అలాగే పలు కుల సంఘాలు నాయకులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు , ప్రజలు దీక్షలో పాల్గొని పూర్తి మద్దతు ప్రకటించారు. ఈనాటి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యానా రాయణ ,ఈర్ల విశ్వేశ్వరరావు, బిజెపి నాయకులు గోలవెంకటేశం, పుల్లా అశోక్, అమ్మ అడగండి సాంబయ్య, పి రిసింగులతిరుపతి పాల్గొన్నారు.

## హెచ్ఐవి,ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**నిర్మల్ రూరల్,ఆగస్టు19(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ నియంత్రణ సంస్థ ఆదేశానుసారం నిర్మల్ గ్రామీణ మండలం చిట్యాల్,వేంగ్వాపేట్,కొండాపూర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో మంగళవారం విద్యార్థులకు ప్రభుత్వ ఆసుపత్రి ఐసీటీసీల ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సూపర్వైజర్ వి.అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.హెచ్ఐవి వ్యాధి నిర్మూలనకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు నిర్విరామంగా కృషి చేస్తున్నాయని ఆయన తెలిపారు.ఈనెల 21న హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధిపై క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని,ఈ పోటీలలో విద్యార్థులు గెలుపొంది బహుమతులు అందుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, విజయభాస్కర్, వెంకటేష్, ఉపాధ్యాయులు హరిత,ఐ సిటిసి కౌన్సిలర్లు సుదర్శన్,ఎల్లేష్,శ్రీనివాస్, షూర్ ఎన్జీవో పీఎం మల్లికార్జున్,వైఆర్జి కేర్ సూపర్వైజర్ శశిమాల, లింక్ వర్కర్ శశికళ, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు

# పేద పసికందుకు ఆపన్న హస్తం



**బెల్లంపల్లి, ఆగష్టు 19,(జనంసాక్షి):** పేద పసికందుకు నెన్నెల కోవిడ్ వాలంటీర్స్ ఆపన్న హస్తం అందించింది. బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ సేని రవి గీతాంజలి దంపతులకు వారం రోజుల క్రితం బాబుకు జన్మనిచ్చింది. వారం రోజుల పసిగుడ్డు పేగు సంబంధిత సమస్యతో హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో శస్త్ర చికిత్సకై చేరి, అంతత మాత్రం ఆర్థిక పరిస్థితిలో ఆపన్న హస్తం కోసం నెన్నెల కోవిడ్ వాలంటీర్స్ ను అశ్రాయించాడు. వెంటనే స్పందించిన కోవిడ్ వాలంటీర్స్ సభ్యులు తలా ఓచెయ్యి వేసి 16,702/- రూపాయలు పోగు చేసి సేని రవికి ఫోన్ పే ద్వారా అందజేశారు. ఆపద సమయంలో అండగా తాము ఉన్నామ ంటూ ఎప్పుడు నెన్నెల ప్రజలకోసం ఆలోచించే నెన్నెల కోవిడ్ వాలంటీర్స్ సమన్వయకర్త భీం పుత్ర శ్రీనివాస్ జలంపల్లిని బాబు తండ్రి సేని రవి కృతజ్ఞతలు తెలిపాడు.

# యక్షగాణ కళాకారుల కార్యవర్గం ఎన్నిక



**బెల్లంపల్లి, ఆగష్టు 19,(జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం మన్నెగూడెం గ్రామంలో మంగళవారం రామాంజనేయ యక్షగాణ కళాకారుల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు వెంకటాచారి, తాజామాజీ సర్పంచ్ గొర్లపల్లి బాపు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పెరుగు కృష్ణ, ఉపాధ్య క్షునిగా గంధం మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా పెరుగు లక్ష్మణ్, కోశాధి కారిగా చింతపురి చిన్నయ్య, గౌరవ అధ్యక్షునిగా పోగుల లింగయ్య, కార్యవర్గ సభ్యులుగా అక్కేపల్లి శేఖర్, పెరుగు శ్రీనివాస్, పెరుగు బీమయ్య, పెరుగు చంద్రయ్య, కామెర దుర్గయ్య, కామెర శంకర్, లగ్గామ్ శంకర్, దుర్గం ప్రశాంత్, చింతపురి వెంకటి, గంధం రాజేష్ ఎన్నికయ్యారు.

# రేగొండ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కె.రాజేష్

- భూపాలపల్లి వీఆర్‌కు బదిలీ అయిన సందీప్ కుమార్



**రేగొండ ఆగష్టు 19(జనంసాక్షి):** రేగొండ మండల నూతన ఎస్సైగాకే రాజేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేసిన సందీప్ కుమార్ భూపాల్ పల్లి విఆర్‌కు బదిలీ అయ్యారు రామగుండం కమిషనరేట్ పరిధిలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐగా విధులు నిర్వహి ంచిన కే రాజేష్ బదిలీపై రేగొండకు వచ్చారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ కారే ఆదేశాల మేరకు మంగళ వారం రేగొండలో బాధ్యతలు స్వీకరిం చారు. సందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు కాపాడేందుకు పనిచే స్తానని అన్నారు. ప్రజలు తనకు సహకరిం చాలని కోరారు. నేరాల నియంత్రణలో ఎవరిని ఉపేక్షించేది లేదని తెలిపారు.

# నర్సింహులపేట మండలంలో యూరియా దుకాణాలపై విస్తృత తనిఖీలు



**నర్సింహులపేట, ఆగష్టు 19 (జనంసాక్షి):** రైతులకు యూరియా సరఫరాలో పారదర్శకత, క్రమశిక్షణను నిర్ధారించేందుకు మండలంలో ప్రత్యేక అధికారి శ్రీ ఏ. ప్రేమ కుమార్ గారు మండల తహసీల్దార్, వ్యవసాయ అధికారి, స్థానిక ఎస్ఐతో కలిసి విస్తృత తనిఖీలు నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఆదేశా ల మేరకు,భారతి ట్రేడర్స్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, మహేంద్రా ఫెర్టిలై జర్స్, పెస్ట్స్ విత్తనాలు, ప్రాథమిక సహకార సంఘం దుకాణాలలో తనిఖీలు చేసారు. రైతులకు ఉన్న యూరియాను ఇబ్బందులు తలెత్తకుండా సరఫరా చేస్తారు. గోదాములు తనిఖీ చేశారు. ఈ తనిఖీలు శాశ్వతంగా కొనసా గుతాయని అధికారులు స్పష్టం చేశారు. ఏవైనా అక్రమాలు జరిగితే, సంబంధిత వ్యాపారుల లైసెన్సులు రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**ఖానాపూర్ ఆగష్టు 19 (జనంసాక్షి):** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కెమెరా పితామ హుడు లూయిస్ డాగురె చిత్రపటానికి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇసారపు నవీన్, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస కృష్ణ స్వామి, ఖానాపూర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు గుగ్గిల్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు పెద్ది నర్సయ్య, మాజీ అధ్యక్షుడు ఎలిగేటి మల్లేష్, రాజు, లవ కుమార్, నవీన్, మహేష్, మణికంఠ, పాల్గొన్నారు.

**శ్రీరాంపూర్ :** ప్రపంచ ఫోటో గ్రాఫీ దినోత్సవం సందర్భంగా శ్రీరాంపూర్ లోని సాందీపని స్కూల్ లో మాజి సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి అద్వర్యం లో ప్రముఖ పాత్రికేయ ఫోటో గ్రాఫర్‌లు వైద్య శ్రీనివాస్(ప్రజా పాలన),మాదరబోయిన శ్రీనివాస్ (నమస్తే తెలంగాణ),పుప్పల వెంకటేష్,పరమేష్( సిటీ కేబుల్),లను సన్మానించారు కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అనుబంధిత ప్రెసిడెంట్ రేగళ్ల ఉపేందర్,నస్పూర్ మం



డల అధ్యక్షులు మైదం రామకృష్ణ,సెక్రటరీ ఉట్ల సత్యనారాయణ,అంబాల రాజు కు మార్,తెరాస నాయకులు కేనపల్లి రమేష్,గోపతి తిరుపతి,పెట్టెంనరేష్ పాల్గొన్నా రు.

**గూడూరు :** కెమెరా సృష్టకర్త లూయిస్ డాగూరే 186వ, ప్రపంచ ఫొటోగ్రాఫి డే ను మంగళవారం గూడూరు మండల కేంద్రంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు చెన్నబోయిన లక్ష్మన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా అయన చిత్ర పటం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం చెన్నబోయిన లక్ష్మన్ జెండా ఎగురావేసినారు.ఈసందర్బంగా అయన మాట్లాడుతూ చరిత్రకు సజీవ సాక్ష్యంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురెనీ ఉద్దేశించి మాట్లాడుతూ ఫోటో, వీడియో గ్రాఫిలు అనేకమైన కొత్త హంగులతో ముందుకు వెళుతుందన్నా రు.అన ంతరం ఫోటో వీడియో గ్రాఫర్లందరూ ఒకరికొకరు పరస్పర శుభాకాంక్షలు తెలుపు కున్నారు.ఈ కార్యక్రమంలో గూడూరు మండల . ప్రధాన కార్యదర్శి అజ్మీర వెంకట్, కోశాధికారి ముదురుకోళ్ల ప్రభాకర్ గారు మండల బూరగాని శ్రీరామ్,బోడ లాల్ సింగ్,జిల్లా ఉపాధ్యక్షులు పాల్వాయి సాయి,సీనియర్ ఫోటోగ్రాఫర్ బాలచం దర్,శ్రీధర్ శర్మ,శరత్, యశ్వంత్,ప్రభాకర్,చంద్రశేఖర్,వెంకటేష్,సురేష్, కిరణ్, వెంకటేష్,విజయ్,మహేష్,రాజేష్,పాషా, పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందుతున్న అధికారికి సన్మానం

**శ్రీరాంపూరర్ (జనంసాక్షి):** సింగరేణి డైరెక్టర్ (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్) డి సత్యనారాయణ రావు ఆగస్టు 31వ తేదీన పదవి విరమణ పొందుతున్న సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి జిఎం ఎం శ్రీనివాస్,ఏరియా స్టోర్స్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ఉద్యోగులు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ డైరెక్టర్ సత్యనారాయణ రావు సింగరేణి సంస్థలో 39 సంవత్సరాల 5 నెలలు సుదీర్ఘ సర్వీసు చేసి, సింగరేణి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని,వారు ఆగస్టు 31వ తేదీన పదవీ విరమణ పొందడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు ఏరియా వర్క్ షాప్,కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌లో ఘనంగా ఆత్మీయ వీడుకోలను చేయడం అభినందించదగిన విషయమని,సింగరేణి సంస్థలో రీనెవబుల్ ఎనర్జీ, సోలార్,థర్మల్ విద్యుత్తు ఉత్పత్తిలో డైరెక్టర్ చేసిన కృషి అమోఘమని సంస్థ పురోగ తిలో తన వంతు పాత్ర నిర్వహించడం జరిగిందని, సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అభివృద్ధి చెందడానికి డైరెక్టర్ కృషి ఎంతైనా ఉందని,పదవి విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోల్డ్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ఉద్యోగిని డైరెక్టర్,ఏరియా జిఎం



ప్రశంస పత్రాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏరియా స్టోర్స్ డీజీఎం మల్లయ్య,సి హెచ్ పి చంద్రలింగం,డివై మల్లయ్య,టింబర్ యార్డ్ ఇన్చార్జ్ రాజేశ్వర రావు,6 మెన్ కమిటీ మెంబర్ బద్రి బుచ్చయ్య,పిట్ సెక్రటరీలు కుమారస్వామి, సల్ల తిరుపతి,ఏరియా స్టోర్స్ అధికారులు,ఉద్యోగులు,మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి మాడిపేల్లి శ్యాంబాబు

**మహదేవపూర్, ఆగష్టు 19 (జనంసాక్షి ):** ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో. వికలాంగుల సదస్సు మహాదేవ ప్రెస్‌ఆ క్లబ్ వరణలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లాఎమ్మార్పీఎస్ ఇంచార్జి మాడిపేల్లి శ్యాంబాబు మాదిగ మాట్లాడుతూ.బుధవారం మంథనికి మందకృష్ణ మాదిగ వస్తున్నందున ఆలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోక పోవడ ంతో వికలాంగులు వృద్ధులు వితంతువులు అధిక సంఖ్యలో మంథని కి హాజరు కావాలని పిలుపునిచ్చారు. వికలాంగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వికలాంగులకు 6000 వితంతువులకు చేయుత పింఛన్. వృద్ధులకు. ఒంటరి మహిళలకు .చేనేత బీడీ .గౌడన్న .లకు 4000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన విధంగా వారి సమస్యలను పరిష్కరించాలనిడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఇన్చార్జులు దుమ్ము వెంకటేశ్వర్లు . రుద్రా రపు రామచంద్రం జిల్లా యువసేన అధ్యక్షులు మంద తిరుపతి. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ వికలాంగుల మండల అధ్యక్షులు



వీరగంటి సమ్మయ్య ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన కొమురక్క. మాదిగ యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ టౌన్ అధ్యక్షులు చింతకుంట్ల సదానందం ప్రధాన కార్యదర్శి లింగాల సుశాంత్ కొలుగురి శ్రీకాంత్ చింతకుంట సాయి. కోడిపాక రమేష్ పాల్గొన్నారు.

# నెన్నెలలో ఫొటోగ్రఫీ దినోత్సవం

**బెల్లంపల్లి, ఆగష్టు 19, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో మంగళవారం 186వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నెన్నెల మండల ప్రొఫెషనల్ ఫొటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుంకరి తిరుపతి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్బంగా యోగా బ్రహ్మ కుమారి ఈశ్వరి ఫొటోగ్రాఫర్ లను సన్మానించి మెమోంటో అందజేశారు. ఈకార్యక్రమంలో నెన్నెల మండల ప్రొఫెషనల్ ఫొటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుంకరి



తిరుపతి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి గట్టు సంతోష్, చింటూ, సురేందర్, హనుమంతు, రాజేష్, రాము పాల్గొన్నారు.

# వరదలో చిక్కుకున్న నలుగురిని ప్రాణాలతో కాబడిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు





**ములుగు ప్రతినిధి,ఆగష్టు 19(జనంసాక్షి):** జిల్లా లోని ఎస్ఎస్ తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామంలో సోమవారం పశువులను మేపుటకు వెళ్ళినటువంటి దుబారి రామయ్య, అలానే చేపలు పట్టుటకు వెళ్ళినటువంటి పి సాయికిరణ్, రాజబాబు, పిరాములు సాయంత్రం అయినా ఇంటికి రాకాపో వడంతో వాగు ప్రవాహం పెరుగుతూ పోతుండగా గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెంది ఈక్రమంలో రామయ్య సోదరుడు స్థానిక తహసిల్దార్ సురేష్ బాబు కు చరవాణి ద్వారా సమాచారం అందించగా, సదరు తహసిల్దార్ కలెక్టర్ కు వివరించారు.ఈ విషయమై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ రాత్రి 11 గంటలకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలకు సమాచారం అందించి తగు సూచనలు చేశారు. ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్ నేతృత్వం లో ఎన్టీఆర్ బృందం ఘటన స్థలానికి చేరుకొని, వాగు ప్రవాహం ఎక్కువ ఉండటం వల్ల తాడు సాహాయంతో వాగు దాటి మొదట పశువుల కాపరైనటువంటి రామయ్యను సురక్షితంగా ఒడ్డుకు చేర్చడం జరిగింది. అంతటితో ఆగకుండా వాగు నుండి కిలో మీటర్ ముందుకు పోయి వెతుకుతూ ఉండగా చాపలు పట్టుటకు వెళ్లినటువంటి సాయికిరణ్, రాజాబాబు, రాములను గుర్తించి వారిని సురక్షితంగా వాగు దాటించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ నుండి ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్, ఏఎస్ఐ సుధీర్, సురేందర్, హెడ్ కానిస్టేబుల్ జగదీష్, చంద్ర, రమేష్, కానిస్టేబుల్ ఆనంద్, రమణమూర్తి, విశాల్ మరియు వారి బృందం తో పాటు తహసిల్దార్ సురేష్ బాబు, ఎంపిఓ శ్రీధర్, డిఈఈ సదయ్యా, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, ఏఈ రాజు పాల్గొన్నారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ అడ్ హక్ కమిటీ ఏర్పాటు

- **కన్వీనర్‌గా పెండ్యాల రంజిత్**
- **కోకన్వీనర్లు గా మార్క మురళి, రాజేందర్**



**భూపాలపల్లి, ఆగష్టు 19 (జనంసాక్షి):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జయశంకర్–భూపాలపల్లి జిల్లా అడ్ హక్ కమిటీని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటించారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో జరిగిన ఫెడరేషన్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కుడుతాడి బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంతాటి రవీందర్, సీనియర్ జర్నలిస్టు ఎండీ సాదిక్ తదితరుల సమక్షంలో అడ్ హక్ కమిటీ ఎన్నిక కాగా ఈ కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మంగళవారం ప్రకటించారు. జిల్లాలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు, జిల్లా మహాసభల నిర్వహణ అడ్ హక్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. జిల్లా అడ్ హక్ కమిటీ కన్వీనర్ గా పెండ్యాల రంజిత్(వీ6), కో- కన్వీనర్లుగా బొల్లా రాజేందర్ (ప్రజాజ్యోతి), మార్క మురళీకృష్ణ(మెట్రో ఈవెనింగ్), దేంచనాల తిరుపతి,సభ్యులుగా సల్పాల తిరుపతి, మేశినేని పూర్ణచందర్ రావు, బత్తుల మహేష్,దేవేందర్ చారి తదితరులు ఎన్నికయ్యారు. జిల్లాలో ఫెడరేషన్ సభ్యత్వ నమోదు, జిల్లా మహాసభలు జరిగే వరకు ఈ అడ్ హక్ కమిటీ కొనసాగుతుందని అన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్,జాతీయ కౌన్సిల్ సభ్యులు, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుతాడి బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,భూపాల పల్లి జిల్లా ఇన్చార్జి పంతాటి రవీందర్, సీనియర్ జర్నలిస్టు ఎండీ సాదిక్‌ల ఆధ్వర్యంలో అడ్ హక్ కమిటీ పని చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల పక్షాన సమస్యలపై పోరాడే లక్ష్యంతో ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం, కార్మిక శాఖ గుర్తింపు పొందిన తొలి ట్రేడ్ యూనియన్ అని, ఈ సంఘం ఏ పార్టీకి గానీ, ఏ ఒక్క పత్రికకు గానీ అనుబంధ సంఘం కాదని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. ఫెడరేషన్ అనేది జర్నలిస్టుల పక్షాన పోరాడే ఇండిపెండెంట్ సంఘం అని,కొంతమంది కావాలని ఈ సంఘం తమ పత్రిక సంఘం అని.. పార్టీ సంఘం అని తప్పుడు ప్రచారాలు చేసుకుంటున్నట్టు తెలుస్తుం దని,ఇలాంటి తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం ఎప్పటికీ ఇండిపెండెంట్ గానే కొనసాగుతుందని,ప్రభుత్వాలకు, పార్టీలకు అనుబంధంగా ఉండదని ఆయన నొక్కి చెప్పారు. జయశంకర్ భూపాల పల్లి జిల్లాల్లో ఫెడరేషన్ పాత సభ్యులతో పాటు కొత్తగా చేరేందుకు ముందుకువచ్చేప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను సంఘంలో చేర్చుకుని సభ్యత్వం ఇవ్వాలని కోరారు.

# ఆదివాసీల హననానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

- **ఆదివాసీ హక్కుల పోరాట వేదికకో కన్వీనర్ ఐతు బాపు**



**మల్హర్, ఆగస్టు19(జనంసాక్షి):** ఆదివాసీలపై జరుగుతున్న దాడులను, అన్యాయాలను, హక్కుల కాలరాచివేతను ప్రతి ఒక్కరూ ఖండించి వారిపై జరుగుతున్న హననానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఉమ్మడి కరీంనగర్ ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక కో కన్వీనర్ ఐతు బాపు పిలుపునిచ్చారు. ఆదివాసీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలనే డిమాండ్‌తో ఈ నెల 24 న వరంగల్‌లోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని మంగళవారం మండలంలోని కొయ్యూరులో ప్రజా సంఘా ల, కుల సంఘాలు, ఆదివాసీలతో కలిసి బహిరంగ సభ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాఫ్రంట్ జిల్లా కార్యదర్శి దుబాసి పార్వతి, యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు గుంటి బాపు, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు అక్కినవేని సమ్మయ్య, ప్రజా సంఘాల, కుల సంఘాల నాయకులు గొట్టం ఎల్లయ్య, సుంక వెంకటి, బీస్కుల లచ్చన్న, సేద మల్లేష్, అరవింద్, లక్ష్మి చెలియా, అరవెండి మల్లక్క, కోట సమ్మయ్య, పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**మహదేవపూర్, ఆగస్టు 19(జనంసాక్షి):** ప్రపంచ ఫోటోగ్రఫీ 186వ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహదవపూర్ మండలంలోని ఫోటోగ్రాఫర్స్ తోపాటు వీడియోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో మహదేవ పూర్‌లో ప్రపంచ దినోత్సవం జరుపుకున్నారు. అనంతరం కెమెరా సృష్టికర్త ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ మండే డాగురే చిత్రపటానికి ప్రభుత్వంసామాజిక వైద్యశాల డాక్టర్ మాధవి పూలమాలవేసి నివాళులర్పించారు. ఫోటో గ్రాఫర్స్ సభ్యులు కేక్ కట్ చేసి ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మేకల రాజేష్ ప్రధాన కార్యదర్శి పెండాల పెద్ద నరసింహస్వామి, కోశాధికారి పిండాల చిన్న నరసింహస్వామి, ఉపాధ్యాయులు కావేరి సంతోష్, గౌరవాధ్యక్షులు బుర్ర లింగయ్య, గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు సమ్మయ్య, జయంత్ ,యూనియన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రేగొండ ఆగస్టు 17 (జనంసాక్షి):** 1998 – 1999 లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండలంలోని కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని లింగాల క్రాస్ భారతీ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులంతా 26 సంవత్సరాల అనంతరం ఒకచోట కలిసిన సందర్భం అనిర్వచనీయం. పాత మిత్రులందరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆనందంగా పాతరోజులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను ఘనంగా సత్కరించి, పాదాభివందనాలు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 26 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులను కలవడం ఆనందంగా ఉందన్నారు. ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో తమ ముందుకు రావడం, సన్మానించడం శుభ పరిణామమని కొనియాడారు. విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అంతకుముందు పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ గురువులు బోధించిన చదువులు, వారి ఆశీస్సుల కారణంగా తామంతా ఉన్నత స్థాయిలో ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, మల్లికార్జున రావు, నాగేశ్వర్ రావు, ప్రసన్నత రావు, రత్నకుమార్, శంకర్ రావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గణపురంలో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

- **ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ**



**గణపురం, ఆగస్టు 19(జనంసాక్షి):** ఫోటోగ్రఫీ పితామహుడు ఫోటో కెమెరా టెక్నాలజీని అభివృద్ధి చేసి, ఫోటోగ్రఫీ సాంకేతికతను , కళను ప్రపంచానికి తెలియజేసిన లూయిస్ మాండే డాగురే జన్మదినాన్ని మంగళవారం గణపురం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపురం హనుమాన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష చేతుల మీదుగా పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షులుయండి షేక్ మదర్ గౌరవ అధ్యక్షులు మోరె రాజు నాగపురి శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శి ఇంజపెల్లి కిరణ్ సహాయ కార్యదర్శి లావుడ్య వినోద్ కుమార్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పశువులను రోడ్లపై వదిలేస్తే కఠిన చర్యలు

**పరకాల, ఆగస్టు 19 (జనంసాక్షి):**



పరకాల పట్టణంలోని ప్రధాన రోడ్లపై పశువులను నిర్లక్ష్యంగా వదిలేస్తే వాటి యజమానులపై కఠిన చర్యలు తీసుకుం టామని పరకాల మున్సిపల్ కమిషనర్ కొడారి సుష్మ హెచ్చరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పశువుల యజమానులు నియంత్రణ లేకుండా రోడ్లపై విచ్చలవిడిగా వదిలేస్తుండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటి వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. అందులో భాగంగా ఈనెల 18న రోడ్లపై తిరుగుతున్న పశువులను మునిసిపల్ సిబ్బంది ఆధీనంలోకి తీసుకోవడం జరిగిందన్నారు. అయినప్పటికీ పశువుల యజమానులు ఇప్పటికీ స్పందించడం లేదని, సిబ్బంది అదుపులో ఉన్న పశువులకు సంబంధించిన యజమానులు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి, తగిన జరిమానా చెల్లించి భవిష్యత్తులో పశువులను విచ్చలవిడిగా వదలకుండా స్వయం పూచికత్తుపై విడిపించుకోవాలన్నారు. లేనట్లయితే ఈనెల 22 తర్వాత పశువులను గోషాలకు తరలిస్తామన్నారు. పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపై విచ్చలవిడిగా వదిలినట్లయితే చట్టమైన చర్యలతో పాటు వాటి ద్వారా ఏర్పడే ప్రమాదాలకు బాధ్యులను చేయాల్సి ఉంటుందని కమిషనర్ హెచ్చరించారు.

# విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేస్తున్న పల్లెపోతుల లక్ష్మీ నరసయ్య



**చెన్నారావుపేట, ఆగస్టు 19 (జనం సాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూరిపల్లి గ్రామానికి చెందిన పల్లెపోతుల లక్ష్మీ నరసయ్య 142 మంది విద్యార్థులకు మంగళవారం స్టేషనరీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి లక్ష్మి నరసయ్య సేవాభావంతో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేయడం వారి దాతృత్వానికి నిదర్శనం అన్నారు. చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మీనరసయ్య 85 సంవత్సరాల వయసులో సేవాభావంతో నెక్కొండ, చెన్నారావుపేట మండలాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా విద్యార్థులకు స్టేషనరీ అందించడం వారి సేవాభావానికి నిదర్శనం అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లు విడనాడి సత్ప్రవర్తనతో క్రమశిక్షణగా ఉంటూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. పోలీసు సహాయం అవసరమైతే 100 కు డయల్ చేయాలని, సైబర్ నేరాల ఫిర్యాదు కొరకు 1930 నెంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు. విద్యార్థులు చదువు మీదనే దృష్టి కేంద్రీకరించాలని చెడు వ్యసనాలకు లోను కావద్దని జీవితంలో విద్యార్థి దశ అత్యంత కీలకమైనదన్నారు. ఈ కార్యక్రమంలోపిఆర్టియు వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి, ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, వెంకన్న, ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్. మాధవి, ఎల్. మొగిలి, జి. సుందర్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, హంస రామకృష్ణ, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డైరీల పంపిణీ

**పాలకుర్తి, ఆగస్టు 19(జనంసాక్షి)** మండలంలోని వావిలాల జెడ్పీఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆ పాఠశాలలో ఉపాధ్యాయుడు నేతి కొండయ్య, తల్లి శశిరేఖ స్మారకార్థం మంగళవారం విద్యార్థులకు డైరీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు దిన చర్యను ఆ డైరీలో రాసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎప్పుడు హోమవర్కు చేయాలని, ఆ పాఠశాలకు ఎప్పుడు రావాలనే డైరీ విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమానికి ఎంఈవో పోతుగంటి నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి అనిల్, ఉపాధ్యాయులు సోమాని నాయక్, బాలాజీ, జస్టిం తరాణి, జ్ఞానకుమారి, సుగుణాదేవి, మంజుల ఉన్నారు.



# నర్సంపేట ఎమ్మెల్యే దొంతి చిత్రపటానికి క్షీరాభిషేకం

## రోడ్డు పనులు పూర్తి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు

**చెన్నారావుపేట, ఆగస్టు 19 (జనం శక్తి):** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మంగళవారం మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. తిమ్మరాయిని పహాడ్ గ్రామ క్రాస్ రోడ్డు నుండి చంద్రు తండా వరకు బిటి రోడ్డు, సిసి రోడ్డు పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసినందుకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మాజీ జడ్పిటిసి ఏటుకూరి బాలజోజి, నాగోతు గోవయ్య, పూదోట శౌరి రాజు, పూదోట అరులయ్య, మల్లవరపు ఇన్నయ్య, ఎదనపెల్లి జయరాజు, విజయ్, నిజాం, సేవియా, చిరంజీవి, బాబు, అంతయ్య, రషీద్, నరేష్, శోభ, సుధ, తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబరు 1న మహా ధర్నాను విజయవంతం చేయాలి




**కొత్తగూడ ఆగస్టు 19 జనంసాక్షి:**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మహాధర్నా గోడ పత్రికను ఆవిష్కరించారు .కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) ను రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని అములు చేయాలని డిమాండ్ చేస్తు సెప్టెంబర్ ఒకటవ తేదీన నిర్వహించనున్న మహా ధర్నా ను విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులందరు తరలిరావాలని పీఆర్టీయు మండల అధ్యక్షులు ఇర్ప చంద్రయ్య సువర్ణపాక క్రిష్ణ పిలుపు నిచ్చారు. ఇందిరా పార్కు వద్ద ఈ మహా ధర్నా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈసం బాబురావు , జిల్లా బాధ్యులు రామస్వామి ,మండల బాధ్యులు వాసం పాపయ్య , ఆలూరి శంకరయ్య , మండల బాధ్యులు గుమ్మడి లలిత , గురుకుల పాంశాల ప్రిన్సిపల్ కల్పన , ప్రధానోపాధ్యాయులు ఆదిలక్ష్మి . మోహన్ , భరత్ పాల్గొన్నారు.

# యూరియా బ్లాక్ చేస్తే కఠిన చర్యలు

**కొత్తగూడ ఆగస్టు 19 జనంసాక్షి:**మహబుబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రం పోగులపల్లి లోని ఎరువుల డిపోలో తనిఖీ చేయడం జరిగింది.సుమారు 444 బస్తాల యూరియా రైతులకు దగ్గరుండి పంపిణీ చేయడం జరిగింది.అనంతరం మండల రైతు వైదికలో స్పెషల్ ఆఫీసర్ సురేష్ ఆధ్వర్యంలో డీలర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది.అధికారులు ప్రత్యేక అధికారి సురేష్,తహసీల్దార్ రాజు, వ్యవసాయ అధికారి మాట్లాడుతూయూరియా బ్లాక్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయిని అన్నారు.జిల్లా కలెక్టర్ తో పాటు టార్స్ ఫోర్స్ ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు.ఎలాంటి అవకతవకలు జరిగిన వారిపై క్రిమినల్ చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో డీలర్లు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల్లో జరిగిన అవకతవకలపై రూ.46 వేల 527 రికవరీ చేయాలి

## ఆదేశాలు జారీచేసిన వరంగల్ డిఆర్డిఓ కౌసల్య దేవి



**చెన్నారావుపేట, ఆగస్టు 19 (జనం సాక్షి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో జరిగిన అవకతవకల పై డబ్బులను రికవరీ చేయాలని వరంగల్ డిఆర్డిఓ కౌసల్య దేవి మంగళవారం ఆదేశాలను జారీ చేశారు. చెన్నారావుపేట మండలంలోని 30 గ్రామాలలో 1 ఫిబ్రవరి 2024 నుండి 31 మార్చి 2025 వరకు జరిగిన ఉపాధి హామీ పనుల పై సామాజిక తనిఖీ బృందం సభ్యులు 1ఆగస్టు నుండి 11 ఆగస్టు వరకు గ్రామాలలో సోషల్ ఆడిట్ ను నిర్వహించి గ్రామసభలను ఏర్పాటు చేశారు. ఈనెల 12వ తేదీన 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సభను చెన్నారావుపేట మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ బృందం ఎస్ఆర్పి, డిఆర్పీలు గ్రామాలలో ఉపాధి హామీ పనుల పై నిర్వహించిన సోషల్ ఆడిట్ నివేదికలను డిఆర్డిఓకు సమర్పించారు. వారు సమర్పించిన నివేదికల ఆధారంగా ప్రోగ్రామ్ ఆఫీసర్, ఏపీఓ, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శుల నుండి డబ్బులను రికవరీ చేయాలని ఆదేశించారు. అక్కల్ చెడ ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.153, అమీనాబాద్ ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ. 676, పంచాయతీ కార్యదర్శికి రూ.676, అమృతండాలో ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.500, బాపునగర్ లో ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.150, పంచాయతీ కార్యదర్శికి రూ.150, టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.779, చెన్నారావుపేటలో ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.1040, పంచాయతీ కార్యదర్శికి రూ.500, టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.1172, ఈసీకి రూ.1172, ఏపీఓకు రూ.540, పిఓకు రూ. 541, గొల్లభామ తండాలో పంచాయతీ కార్యదర్శికి రూ.210, టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.509, జల్లి ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.1379, పంచాయతీ కార్యదర్శికి రూ.1379, టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.2 వేలు, జోజిపేట నారాయణ తండా గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.2 వేల 149, కాల్ నాయక్ తండ గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.304, ఖాదర్ పేటలో టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.1171, కోనాపురంలో ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.1202, పంచాయతీ కార్యదర్శికి రూ.2 వేల 203, టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.1844, లింగాపురంలో ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.500, పంచాయతీ కార్యదర్శికి రూ.500, ఏపీఓకు రూ.1000, పత్తి నాయక్ తండాలో టెక్నికల్ అసిస్టెంట్ రూ.500, ఈసీకి రూ.500, పుల్లయ్య బోడు తండాలో టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.500, ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.500, శంకరం తండాలో ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.4 వేల 164, పంచాయతీ కార్యదర్శికి రూ.4 వేల 164, కంప్యూటర్ ఆపరేటర్ కు రూ.232, ఉప్పరపల్లిలో ఫీల్డ్ అసిస్టెంట్ కు రూ.230, పంచాయతీ కార్యదర్శికి రూ.232, టెక్నికల్ అసిస్టెంట్ కు రూ.8 వేల 795 మొత్తం 46 వేల 527 రూపాయలను రికవరీ కింద డబ్బులు చెల్లించాలని ఆదేశాలను జారీ చేశారు. రికవరీ కింద డబ్బులు చెల్లించకుంటే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్ష శిబిరం

**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 19 ( జనం సాక్షి )** :స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్ ఉన్నత పాఠశాలలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా, ఆరోగ్య మరియు నైపుణ్యాల అభివృద్ధికి ఉద్దేశించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలల ను దత్తత తీసుకోవడంతో పాటు విద్యాభ్యాసం చేస్తు న్న విద్యార్థులకు అప్ గ్రేడ్ మై క్లాస్ రూమ్ సంస్థ సహకారముతోవాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళజోడులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరయిన ఏ ఎం ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు ముందుకు వచ్చి పిల్లలకు అవసరం అయిన విద్య, కళలు ఆరో గ్యం వంటి అంశాలపైన పనిచేయడం అభినందనీయం అని కొనియాడారు.అధ్యక్షతవహించిన మండల విద్య అధికారి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొమురయ్య మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ తమ పాఠశాలను దత్తత తీసుకొని పిల్లలకు అవసరం అయిన కంప్యూటర్, సైన్స్ ల్యాబ్, స్పోకెన్ ఇంగ్లీష్ మోటివేషన్ లాంటి అంశాలపై దృష్టి సారించడం ద్వారా తమ పిల్ల ల అభివృద్ధికి ఎంతగానో సహాయ పడుతుందని అన్నారు. ఎర్త్ ఫౌండేషన్ కో ఫౌండర్ కలవేణి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం తో పాటు వారి వ్యక్తిగత అభివృద్ధికి అవసరమైన సేవలు కొనసాగించడం జరుగుతుంది అని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల పిల్లలకు ఆట వస్తువులు ఇవ్వడం పాఠశాల హెచ్ఎం ఆనందం వ్యక్త పర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల, కోఆర్డినేటర్లు రాజు, ఆంజనేయులు,మోటివేషన్ స్పీకర్ నరేష్,తదితరప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం



**నర్సంపేట ఆగస్టు 19 (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని.ఆర్యవైశ్య సంఘ మండల, పట్టణ, యువజన మరియు వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ మరియు వాసవి ఫ్రెండ్ సర్కిల్ వాసవి మహిళా విభాగ్ నర్సంపేట ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవము జరిగినది ముఖ్య అతిథిగా అధ్యక్షులు ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా దుబ్బా శ్రీను జిల్లా కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు కోశాధికారి గందె శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు వంగటి అశోక్ కుమార్ సలహాదారులు దేవునూరి అంజయ్య దుబ్బా రమేష్ నర్సంపేట రైస్ మిల్ అధ్యక్షులు గంధం నరేందర్ రీజియన్ చైర్మన్ దొడ్డ రవీందర్ ముఖ్య అతిథులుగా హాజరైనారు ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా శింగిరికొండ మాధవ్ శంకర్ నర్సంపేట మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులుగా నిర్వహించడం జరిగినది వక్తలు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ప్రతి గ్రామ పట్టణ సామాజిక స్పృహతో అందరికీ సహకరించేటట్లు ఉంటారని దానధర్మం నందు ఉంటారని రాగదేశాలు అతీతంగా దేవాలయ నిర్మాణాలు బడుగు బలహీన వర్గాల సేవా కార్యక్రమంలో చేస్తారని కొని అడిగానారు అంతేకాకుండా అన్ని రాజకీయ పార్టీలు కూడా వైశ్యులకు అవకాశాల్ని కల్పిస్తున్నారు మంగళవారం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాధవ శంకర్ .కార్యదర్శి పబ్బారమేష్ .కోశాధికారి తోట బాల భాస్కర్ గుప్తా. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వంగేటి గోవర్ధన్ కార్యదర్శిలు వేముల శ్రీను. కోశాధికారి బ్రాహ్మణపల్లి సుమన్ కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు చకిలం కృష్ణ మూర్తి . కార్యదర్శి గరేపల్లి శ్రీనివాస్ కోశాధికారి మదనపల్లి ఉపేందర్ యువ జన సంఘ అధ్యక్షులు శ్రీరామ్ కిరణ్ కార్యదర్శి పాత శ్యామ్ గారు కోశాధి కారి మల్లాల ప్రవీణ్ వాసవి ఫ్రెండ్ సర్కిల్ అధ్యక్షులు రాయపూడి హరికృష్ణ కార్య దర్శి మంచినీళ్లు నాగరాజు కోశాధికారి చకిలం శ్రీకాంత్వాసవి మహిళా విభాగ్ అధ్యక్షు రాలు శ్రీమతి శింగిరికొండ రజిని .కార్యదర్శి చంద్ర స్రవంతి. కోశాధికారి ఇమ్మడి సుమారు 35 మంది సంఘ సభ్యులు పాల్గొన్నారు ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలన రాక్షస పాలనగా మారింది

- **మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య**

**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు19 (జనంసాక్షి):** కాంగ్రెస్ 20నెలల పాలన రాక్షస పాలనగా మారిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు చేసిందేమీ లేదని తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తీవ్రంగా విమర్శించారు. చిల్పూర్ మండలంలోని క్రిష్ణాజిగుడెం గ్రామంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ, కాంగ్రెస్ నాయకులు మౌనం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో మూడు నెలల ముందుగానే లక్షల క్వింటాళ్ల యూరియా సమకూర్చి రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకు న్నారని గుర్తు చేస్తూ, రేవంత్ రెడ్డి రైతులను మళ్లీ లైన్లలో నిలబెట్టే రోజులు తెచ్చాడ ని రాజయ్య వ్యాఖ్యానించారు. అప్పులవిషయంలో కాంగ్రెస్,బీజేపీలు చేసిన అబద్ధ పు ప్రచారాలు పార్లమెంట్‌లోనే బట్టబయలయ్యాయని ఆయన తెలిపారు. గత 10 సంవత్సరాల్లో 2.80 లక్షల కోట్ల అప్పులు చేసి,4 లక్షల కోట్ల సంపద సృష్టించామ ని, అనేక అభివృద్ధి పనులు, కట్టడాలు నిర్మించామని గుర్తు చేశారు. అయితే, కేవలం 20 నెలల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2 లక్షల కోట్ల అప్పులు చేసి, ఢిల్లీకి కప్పం కడుతోందని ఆయన విమర్శిం చారు.పార్టీ మారి ప్రజలను మోసం చేసిన కడియం శ్రీహరికి ప్రజల ముందు మాట్లాడే నైతిక హక్కు లేదని,నీతి, నిజాయితీ ఉంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామాచేయాలని పదవుల కోసం పార్టీ మారడం ద్రోహ రాజకీయాలు అని అన్నారు. తన



వ్యక్తిగత ప్రయోజ నాల కోసం ప్రజల నమ్మకాన్ని తాకట్టుపెట్టాడని మండి పడ్డా రు.బీహార్ ఎన్నికల కారణంగా తెలంగాణలో చేయని పనులు చేశామని ప్రకటనలు ఇస్తున్నా రని, అంతేకాక రాష్ట్ర ప్రభుత్వ హెలికాప్టర్లను కూడా బీహార్‌లో వినియోగిస్తు న్నారని ఆయన విమర్శి ంచారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంథనికి మందకృష్ణ మాదిగ రాకా

- **వికలాంగుల సమస్యలపై పోరు**
- **ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**

**మల్హర్, ఆగష్టు 19(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మాలహర్‌రావు మండలం లోని రుద్రారం గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేశరపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ దారుల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మడిపెల్లి శ్యాంబాబు మాట్లాడుతూ రేపు మంథని కి మందకృష్ణ మాదిగ వస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోక పోవడంతో వికలాంగులు,వృద్ధులు, వితంతువులు అధిక సంఖ్యలో మంథని కి వచ్చి సమస్యల కోసం మరో పోరాటా నికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వికలాంగుల దుర్భరమైన జీవితాలను గడుపు తున్నారని వారి పరిస్థితులు అగమ్య గోచరంగా ఉంటే ప్రభుత్వం వారి సమస్యను పట్టించుకోకపోవడం బాధాకరం.ఇచ్చిన మాటను పక్కన పెట్టడం చూస్తుంటే వికలాంగులపై చిన్న చూపు ఉన్నదని స్పష్టమవుతుందనీ అన్నారు.ఇప్పటికైనా వికలాంగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వికలాంగులకు 6000 వితంతు



వులకు,వృద్ధులకు ఒంటరి మహిళలకు,చేనేత, 4000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన విధంగా వారి సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని అన్నారు .వికలాంగులు అందరు ఏకతాటిపై వచ్చి ప్రభుత్వంపై వువ్వెత్తున మరో పోరాటా నికి సిద్ధం అయితరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఇంచార్జి దుమ్ము వెంకటేశ్వర్లు, రుద్రారపు రామచంద్రం,జిల్లా యువ సేన పాల్గొన్నారు.

# చదువుకుంటేనే గుర్తింపు

- **మేము ఈ స్థాయిలో ఉన్నామంటే చదివే కారణం**

**బచ్చన్నపేట ఆగస్టు 19 (జనంసాక్షి):** మేము చదువుకొని ఎంత ఉన్నతమైన పదవులలో ఉన్నామంటే కారణం చదివే అని బచ్చన్నపేట మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ప్రస్తుతం రైల్వే డిపార్ట్మెంట్‌కు చెందిన కోడూరు శ్రీనివాస చారి , రిటైర్డ్ టీచర్ దాసారము బాలయ్య, రేషన్ డీలర్ కొత్తపల్లి రాజమౌళి.మరియు హైదరాబాద్ వాస్తవ్యులు కండ్లకుంట అనంత చార్యులు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాల పై అభిమానంతో,ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి మరియు విద్యలో విద్యార్థులను ప్రోత్సహించడానికి, పాఠశాలలోని చదువుతున్నా 120 మంది విద్యార్థులకు మొత్తం □40,000 విలువైన క్రీడా దుస్తులను పంపిణీ చేశామన్నారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి



మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరో హించాలని తాము చదువుకున్న పాఠశాలకు, తమ తల్లితండ్రులకు, గ్రామా నికి మంచి పేరును తీసుకవచ్చి, దేశ నిర్మాణంలో కీలకపాత్ర వహించాలి" అని సందేశం అందించారు.దాతలకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యా య బృందం ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో ఏఏపిసి చైర్ పర్సన్ లత, స్టాఫ్ సెక్రటరి లక్ష్మి నర్సమ్మ, పీడీ జ్యోతి,ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

- **ఖాదర్ పేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గూడ మహేందర్**



**చెన్నారావుపేట, ఆగస్టు19(జనంసాక్షి):** నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఖాదర్ పేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గూడ మహేందర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఖాదర్ పేట గ్రామంలో 40 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా 10 మంది లబ్ధిదా రులకు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడా రు.నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసి అమాయక ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెండ్లి రాజేందర్, కూస సుదర్శన్, చాప ల మధుకర్, ఉప్పుల దేవేందర్, కూస కరుణాకర్, మేడిద అశోక్, పెండ్లి ప్రశాంత్, కూస రవి, చింతం సతీష్, కొత్తపల్లి వెంకటేష్, వైనాల రాజేష్, చెవ్వ యాదగిరి, కేశపాక విజేందర్, నాగెల్లి సాంబయ్య, సింగిరెడ్డి మల్లయ్య, వడ్డె పరమేష్, గూడ రవీందర్, ప్రవీణ్, అరిగెల రాజేష్, పెద్ది రాజు, రేషన్ కార్డు లబ్దిదారులు కూస మమత, గూడ మమత, పెండ్లి రాధిక, చాపల అనిత, అరిగెల హారిక, కూస ప్రియాంక, వడ్డె రాధిక, వైనాల అనిత, వడ్డె విజయ, చింతం యువరాణి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడిచేసిన వ్యక్తిపై కేసు నమోదు

**లక్షట్‌పేట ఆగస్టు 19 (జనంసాక్షి):** లక్షెట్టిపేట పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తాలో ఈరోజు ఉట్నూర్ డిపోలో ఆర్టీసీ కాంట్రాక్ట్ డ్రైవరుగా పనిచేస్తున్న సిరామి విజయేందర్ పై దాడి చేసిన లక్షెట్టిపేటకు చెందిన దూడ శంకర్ పై కేసు నమోదు చేయడం జరిగింది. నిందితుడు మధ్యాహ్నం తన బైకుపై వచ్చి ఆర్టీసీ డ్రైవర్ ను బస్సు ఆపి డ్రైవర్ ను నాబైకును ఢీకొట్టావని నోటికి వచ్చిన బూతులు తిడుతూ చేతులతో కొట్టడం జరిగొంది. ఇట్టి విషయమై ఆర్టీసీ డ్రైవర్ విజయేందర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు లక్షెట్టిపేట ఎస్సై సురేష్ తెలిపారు.

## ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయురాలికి అవార్డు ప్రధానం

- **జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య**




**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 19, (జనంసాక్షి):** ఉర్దూ ఉపాధ్యాయులుగా విశేష సేవలు అందించిన వారికి తెలంగాణ ఉర్దూ అకాడమీ ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుల అవార్డులను అందించడం జరిగిందని, ఈ నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న రజియా భాను అవార్డు పొందారని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య ప్రకటనలో తెలిపారు. తెలంగాణరాష్ట్రవ్యాప్తంగా 173 మంది ఉపాధ్యాయులు ఈ గౌరవాన్ని పొందారని, నిబద్ధతతో పని చేసి సేవలు అందించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎ. లక్ష్మణ్ కుమార్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బిన్ హందాన్ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం తో పాటు 25 వేల రూపాయల నగదు బహుమతి అందించారని తెలిపారు. రజియా భాను పాఠశాలలో నాణ్యమైన ఉర్దూ బోధనతో పాటు విద్యార్థుల భాష నైపుణ్యాలు, సాంస్కృతిక విలువలు పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారని, పిల్లల సంరక్షణ కొరకు చైల్డ్ కేర్ కార్యక్రమాలు నిర్వహించి, తాత్కాలిక భవనాల స్థానంలో శాశ్వత భవనాల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారని తెలిపారు.

### జూనియర్ కళాశాలలో
## పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**మహదేవపూర్ ఆగస్టు 19 (జనంసాక్షి) :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎంపీసీ బైపీసీ పేద విద్యార్థిని విద్యార్థులకు (నీట్ ), (జేఈఈ),(ఎంసెట్), పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను పిఏసియస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.అనంతరం సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ. జూనియర్ కాలేజీలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు (నీట్) ,(జేఈఈ ), (ఎంసెట్), పోటీ పరీక్షలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయడం చాలా సంతోషకరమని విద్యార్థులు ఒక పట్టుదలతో ఉన్నతమైన చదువులు చదివి మంచి పేరు సంపాదించి తల్లిదండ్రులతో పాటు విద్య నేర్పిన కాలేజీ ప్రిన్సిపాల్ కు అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. అదేవిధంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ కు పియ సియస్ చైర్మన్ ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ , అబ్దుల్ ఘని,రమేష్, సదాన ందం, సంధ్యారాణి అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యా ర్థులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**పాలకుర్తి, ఆగస్టు19 (జనంసాక్షి) :** జనగామ జిల్లా, పాలకుర్తి మండల కేంద్రంలో 188 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంగళ వారం మండల ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షుడు రాపోలు రాంబాబు ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లు ప్రపంచ ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ 'మండే దాగురే'కు పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాపోలు రాంబాబు మాట్లాడుతూ మాటల్లో చెప్పలేని మధుర జ్ఞాపకం వేయి మాట లు చెప్పలేని భావన ఫోటో మాత్రమే చెప్తుందని, మన మధుర జ్ఞాపకాలని తదితరులకు అందిస్తుందని, నిత్యజీవితంలో సంఘటనలకు నిలువెత్తు సాక్ష్యం ఒకటేనని తెలిపారు, 50 సంవత్సరాల నిండిన ప్రతి ఫోటోగ్రా ఫర్‌కు ఆసరా పెన్షన్ ఇవ్వాలని , అదేవిధంగా ఫోటో స్టూడియోకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించాలని, కోరారు. పాల్గొన్నారు.

## గంగారం పంచాయతీ కార్యదర్శికి సన్మానం



**కాటారం ఆగస్టు 19 ( జనంసాక్షి):** ఇటీవల జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శి గా ఎన్నికై ప్రశంస పత్రాన్ని అందుకున్న గంగారం గ్రామపంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ ను మండల ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు గద్దల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. తెలంగాణ గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ బెల్లయ్య నాయక్, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా కర్ణాకర్ అవార్డు నందు కొన్నారు. గంగారం గ్రామపంచాయతీ కార్యదర్శి విధులను నిర్వహిస్తున్న కర్ణాకర్ కు అవార్డు రావడం పట్ల గ్రామస్తులు శు భాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ..

- **విద్యార్థులు మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి**
- **చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి**



**చెన్నారావుపేట, ఆగస్టు 19(జనంసాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆశ్రయ్ ఆధ్వర్యంలో 10మంది విద్యార్థులకు రూ. 50 వేల విలువైన సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ పేద కుటుంబాల విద్యార్థులు రోటరీ క్లబ్ అందించిన సైకిల్ ల ద్వారా సులభంగా దూర ప్రాంతాల నుండి వస్తున్న విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా హాజరవుతారన్నారు.దీని వలన డ్రాప్ అవుట్ రేటు తగ్గుతుందని తెలిపారు. రోటరీ క్లబ్ వంటి దాతలు ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు కోసం ముందుకు రావడం సమాజానికి ఆదర్శం అని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చెన్నారావుపేట ఎస్సై జి రాజేష్ రెడ్డి విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం, సైబర్ నేరాలు, చెడు వ్యసనాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.నేటి కాలంలో ఇంటర్నెట్ వాడకం పెరిగిన కొద్దీ సైబర్ నేరాలు కూడా విస్తరిస్తున్నాయన్నారు. సోషల్ మీడియా దుర్వినియోగం, బ్యాంక్ మోసాలు, ఫేక్ అకౌంట్లు వంటి వాటి నుండి విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలియని లింకులు ఓపెన్ చేయకూడదని ఓటిపి, పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పరాదని సూచించారు.డ్రగ్స్ వాడకం శరీరాన్నే కాదు మన భవిష్యత్తును కూడా నాశనం చేస్తుందని ఒకసారి బానిస అయితే బయటపడటం చాలా కష్టమన్నారు.రోటరీ క్లబ్ ఆశ్రయ్ వరంగల్ అధ్యక్షులు తోట వైద్యనాథ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ సైకిల్ పంపిణీ కూడా అదే క్రమంలో ఒక అడుగు అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం సైకిళ్లు, ఫర్నిచర్, స్టడీ మెటీరియల్, వాటర్ ప్యూరిఫైయర్లు, కంప్యూటర్లు అందజేస్తున్నామన్నారు. రోటరీ క్లబ్ సేవలను మరిన్ని ప్రభుత్వ పాఠశాలకు విస్తరిస్తామని తెలిపారు.ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మొదటి మూడు స్థానాలు సాధించిన వారికి రూ.2వేల చొప్పున పారితోషకం అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆశ్రయ్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణారెడ్డి, రోటరీ క్లబ్ సభ్యులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, పిఆర్టియు వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి, వెంకన్న, పాఠశాల ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్. మాధవి, ఎల్. మొగిలి, జి. సుందర్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, హంస రామకృష్ణ, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు షరీఫ్, పాల్గొన్నారు.

# ఆశాలకు 18వేలు ఫిక్స్ వేతనాన్ని ప్రకటించాలి

- **ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మడే శ్రావ్య**
- **ఫిక్స్ వేతనంతో పాటు ఈఎస్ఐ, పిఎఫ్ లు కల్పించాలి**
- **వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ధర్నా చేసిన ఆశ కార్యకర్తలు**



**మంగపేట ఆగస్టు 19 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆశా కార్యకర్తలకు వెంటనే 18 వేల రూపాయల ఫిక్స్ వేతనాలను, ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలను కల్పించాలని ఆశా యూని యన్ రాష్ట్ర సభ్యురాలు మడే శ్రావ్య డిమాండ్ చేశారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశ కార్యకర్తలకు గౌరవప్రదమైన వేతనాలను అందించాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆశాలకు 18 వేల రూపాయల ఫిక్స్ వేతనాలను అందించాలని రాష్ట్రవ్యాప్తంగా ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మండలంలోని మంగపేట, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ముందు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ధర్నాలు చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని వైద్యాధికారు లకు వినతి పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్య సేవలు అందిస్తున్నటు వంటి మాపై ప్రభుత్వం ఇంత చిన్నచూపు చూడడం సరైనది కాదని వెంటనే ఆశాలకు 18వేలు ఫిక్స్ వేతనాలను అందించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే జూలై నెలలో ఆశా కార్యకర్తలకు రావలసిన వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదని వెంటనే తమ తమ వేతనాలను విడుదల చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### నవరాత్రులకు నేను
## సిద్ధం మరి మీరు సిద్ధమా....!

- **మండలానికి చేరిన గణనాథుల ప్రతిమలు**
- **వివిధ ఆకృతులతో కనువిందు చేస్తున్న గణనాథులు...**
- **3 ఫీట్ల నుండి 15 ఫీట్లు వరకు అందుబాటులో**



**మంగపేట ఆగస్టు 19(జనం సాక్షి) :** ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో గణపతి నవరాత్రు లకు విగ్రహాలు విభిన్న ఆకృతులతో రహదారి వెంట వెళ్లే చూపరులను కనువిందు చేస్తూ...నవరాత్రులకు నేను సిద్ధం....మరి మీరు సిద్ధ మా....! అనే రీతిలో గణనాథుని విగ్రహాలు ఆకర్షించబడుతున్నాయి. గణనా థుడు నవరాత్రుల ఉత్సవాల నిర్వహణకు వ్యాపారస్తులు వివిధ ఎత్తులతో కూడిన విగ్రహాలను ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ విగ్రహాలు సుమారు 6 వేల రూపాయల నుండి మొదలుకొని 20 వేల రూపాయల విలువగల విగ్రహాలను అందుబాటులో ఉంచామని విగ్రహ నిర్మాణ వ్యాపారస్తులు తెలిపారు. వినాయక చవితి ఈనెల 27 నుండి మొదలవడంతో వివిధ గ్రామాల ప్రజలు విగ్రహాల కొనుగోలు మొదలైందని విగ్రహ నిర్మాణ వ్యాపారులు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం...



**చెన్నారావుపేట, ఆగస్టు 19(జనంసాక్షి):** చెన్నారావుపేట ఫోటో వీడియో గ్రఫీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల ఫోటో వీడియో గ్రఫీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షులు మంద కార్తీక్ గౌడ్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు.అనంతరం సీనియర్ ఫోటోగ్రఫీ సభ్యుడు పెండ్యాల ప్రభాకర్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి తడక రాజు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు పుట్ట రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు సంతోష్, మండల సభ్యులు దొంతి సతీష్, అమ్మ రాజు, ఇస్లావత్ గోపి, గుడివాడ రాజు, ఏగ్గడి రాజు, భాషబోయిన మహేష్, బిక్షపతి, జీవన్, రమేష్, వాల్ సింగ్, ప్రశాంత్, ప్రేమ్ నాయక్, అజేందర్, జీవన్, పోలు రాజు, దేవేందర్ పాల్గొన్నారు.

# నానో విజయ రహస్యం




**దస్తూరాబాద్, ఆగష్టు 19 (జనంసాక్షి):** రైతులు మామూలు యూరియా స్థానంలో ఇప్పుడు నానో యూరియాని ఉపయోగించడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. ఇది వ్యవసాయ రంగంలో ఒక కొత్త ఆవిష్కరణగా చెప్పుకోవచ్చు. ఇప్పటి వరకు ఒక ఎకరానికి సుమారు 45 కిలోల యూరియా వాడాల్సి వచ్చేది. కానీ నానో యూరియా వల్ల ఒకే ఒక్క 500 మిల్లీ లీటర్ల బాటిల్ సరిపోతుంది. ఇది ద్రవ రూపంలో ఉండి, సులభంగా మొక్కల పత్ర రంధ్రాలు ద్వారా పీల్చుకోబడుతుంది. సాధారణ యూరియా బస్తా 270-300 ఉంటుంది కానీ నానో యూరియా బాటిల్ కేవలం 225 రూ. వస్తుంది. గుళికల రూపములో ఉండే యూరియా వాడటం వలన నేల కాలుష్యం, నీటి కాలుష్యం, భూమి సారం తగ్గుతోంది . భూమి లో ఉండే మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోతున్నాయి. సాధారణంగా వాడే యూరియా వల్ల వచ్చే నష్టాలు నానో యూరియా తగ్గిస్తోంది.



దస్తురాబాద్ మండలం బుత్కూర్ గ్రామానికి చెందిన తెలు తిరుపతి మాట్లాడుతూ నానో యూరియా మొదటి స్ప్రే వరి నాటిన 30- 35 ల పిలక దశలో చేసాను మరియు 2వ స్ప్రే 50 - 55 రోజుల మధ్య చేసాను పొట్ట ఏర్పడు దశలో చేసాను. నానో వాడిన తరువాత పంట ఎక్కువగా పచ్చదనం తో కనిపించింది. మొక్కల పెరుగుదల బాగుంది దిగుబడి లో కూడా ఎలాంటి మార్పు లేదు లాభదాయకంగానే ఉంది అన్నారు.



మరో రైతు ఎడ్ల రాజేందర్ బుత్కూర్ మాట్లాడుతూ "సాధారణ యూరియాతో పోల్చితే ఇది స్ప్రే చేయడం చాలా సులువు. ధర తక్కువగా ఉండి మంచి లాభం వస్తోంది .రవాణా ఖర్చులు తగ్గాయి, సులభంగా రవాణా చేసుకోవచ్చు అని అన్నారు.

**రైతులు తాజా సాంకేతికతను అనుసరించాలి**



నానో ఉత్పత్తులు భవిష్యత్తు వ్యవసాయానికి మార్గదర్శకంగా నిలుస్తాయ న్నారు. ఈ సమాచారం ప్రకారం నానో యూరియా వాడకం వల్ల రైతులకు మంచి ఆదాయం, భూమికి నష్టం తక్కువగా ఉండే అవకాశం ఉంది. లిదస్తురాబాద్ వ్యవసాయ విస్తరణ అధికారి జాడి తిరుపతిలి మాట్లాడుతూ బుత్కూర్ గ్రామములో 10 మంది రైతులను ఎన్నుకొని ప్రయోగాత్మకంగా నానో యూరియా వాడిపిస్తున్నాను ఒక్క సంవత్సరం నుండి న్యూట్రియంట్ లాస్ తగ్గి, మొక్కలు నేరుగా గ్రహిస్తాయి. పంట దిగుబడి పెరుగుతుంది, ధాన్యపు గింజ నాణ్యత మెరుగవుతుంది. భూమిలో నైట్రోజన్ మోతాదు తగ్గి, నేలలోని జీవసంస్థలు కాపాడబడతాయి. ఖర్చు తగ్గుతుంది, రవాణా సులభ తరంగా ఉంది. నానో యూరియా ఉపయోగం వల్ల భూమి మరియు నీటి కాలుష్యం తక్కువ అవుతుంది. పిచికారీ ఉదయం 8 గంటల లోపు సూర్యరశ్మి రాకముందు చేయాలి.

**వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి**

## వర్షాల నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో అధికార యంత్రాంగం

**దోమల వృద్ధిని నిరోధించడానికి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి ఆగష్టు 19 (జనంసాక్షి)** : వారం రోజుల నుండి జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలోని వాగు, కల్వర్టు ప్రాంతాలను మండల తహసిల్దార్ సతీష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద పరిస్థితులలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 నంబర్ ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటూ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందుగులపేట గ్రామంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న కల్వర్టు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో మురుగు కాలువలు, రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, మురుగునీటి కారణంగా దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిలువలను ఎప్పటికప్పుడు తొలగించాలని, బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ పిచికారి చేసి దోమల వృద్ధిని నిరోధించాలని, సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. తాగునీటి కారణంగా వ్యాప్తి చెందే వ్యాధులను నియంత్రించేందుకు క్లోరినేషన్ చేయాలని, కాచి చల్లార్చి వడపోసిన నీటిని తాగే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా వాగులు, నది, చెరువులలో వర్షపు నీరు అధికంగా ఉన్నందున చేపల వేటకు వెళ్లకూడదని, వరద పరిస్థితులలో పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు టామ్ టామ్ ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. మీడియా ప్రతినిధులు ప్రజలలో నెలకొన్న ఆందోళన తొలగించే విధంగా వాస్తవ కథనాలను తెలియజేయాలని తెలిపారు. జిల్లాలో మరో 24 గంటలు వర్ష సూచన ఉందని, జిల్లాలో దెబ్బతిన్న నివాస గృహాల వివరాలతో నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందించడం జరిగిందని, పొలాలలో ఉన్న వరద నీరు తగ్గిన తర్వాత పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వాగులు, నది వద్దకు ఎవరు వెళ్లకుండా బందోబస్తు చర్యలు చేపడుతున్నామని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర సేవలు అందించేందుకు 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్. డి. ఆర్. ఎఫ్. బృందాలు, రక్షణ పరికరాలతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**బెల్లంపల్లి, ఆగష్టు 19, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణ, మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి తిలక్ స్టేడియం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాస్ రావు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. సభ్యులకు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల వేణు, ప్రధాన కార్యదర్శి కాంపెల్లి విజయ్, కోశాధికారి మడుపు విక్రమ్, గౌరవ అధ్యక్షుడు కుంభాల రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ నస్పూరి సందీప్, జిల్లా బాడీ మెంబర్స్ కాంపెల్లి శంకర్ బాబు, ఆకునూరి రాజకుమార్, సీనియర్ గ్రాఫర్స్ ఉల్లాకుల నాగేశ్వరరావు, పట్నం చక్రధర్, గౌరవ సభ్యులు రుకుం ప్రసాద్, పోషం, దుండ్ర మహేందర్, బట్వాన్పల్లి శంకర్, గజెల్లి రఘు, పనాస వెంకటేష్, ఫోకస్ ప్రేమ్, రవి సాగర్, ఎమ్ముల ప్రదీప్, వరప్రసాద్, నాగరాజు, శ్రీకాంత్, బుల్లెట్ సాయి, రోహిత్, అర్జున్, కిరణ్, ప్రశాంత్, రమేష్, బాపన్న, మీనేష్ పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారంలో సర్వేయర్లదే కీలక పాత్ర

కాంప్లికేషన్ రకాల భూములను గుర్తించి రికార్డుల ప్రకారం చర్యలు తీసుకునేవారని, 1973 -74 నుండి రెవెన్యూ వ్యవస్థ ప్రారంభమైన తర్వాత 100 ఎకరాలలో 10 ఎకరాలు సీలింగ్ పట్టా చేయడం జరిగిందని తెలిపారు. సర్వేయర్లు దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, సీలింగ్ భూమిని గుర్తించాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని తెలిపారు. ప్రస్తుతం వచ్చే దరఖాస్తులను రిజిస్ట్రేషన్, మార్పులు, భూధార్ గుర్తింపు, ఇతర ఆధారాలను పరిశీలించి సీలింగ్, పట్టా, 38-ఈ, ప్రభుత్వ భూములను గుర్తించాలని, ప్రభుత్వ ఆస్తులను కాపాడడంలో సర్వేయర్ల పాత్ర కీలకమైనదని తెలిపారు. పట్టాదారులు తమ భూమి అభివృద్ధి సమయంలో రోడ్డుకు కొంత భూమిని కేటాయించాలని, ఈ విషయంపై పట్టాదారులకు వివరించాలని, దరఖాస్తు సమయంలో వివరాలను పూర్తిగా పరిశీలించాలని తెలిపారు. మొదటి విడతలో ఎంపికైన 162 మంది లైసెన్స్ డ్ సర్వేయర్లకు శిక్షణ అందించి, 2వ విడతలో 169 మందికి శిక్షణ అందించడం జరుగుతుందని, సర్వేయర్లు శిక్షణలో చట్టంలోని పూర్తి వివరాలు తెలుసుకోవాలని, తమ విధులను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని, అసలైన పట్టాదారులు, ప్రభుత్వ భూములను కాపాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**సారంగాపూర్,ఆగష్టు19(జనం సాక్షి) :** సారంగాపూర్ మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మండల ఫోటో స్టుడియో వీడియో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఫోటోగ్రాఫర్ సృష్టికర్త లూయిస్ దాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేశారు. యూనియన్ అధ్యక్షుడు పి వినయ్ సభ్యులు మాట్లాడుతూ... ఒక క్షణాన్ని మధురమైన జ్ఞాపకంగా తీర్చగలిగేది ఫోటోగ్రఫీ అని, ఎన్నో భావాలను ఒక చిత్రంలో తెలిపే గొప్పతనం ఒక ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందని అన్నారు. చిత్ర రూపాన్ని ఫోటోగ్రఫీగా మార్చి ఫోటోగ్రాఫర్లు సమాజంలో చైతన్యం తెస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సెక్రటరీ అరుణ్ కోశాధికారి. పి రాజు ప్రచార కార్యదర్శి ఏ. సంతోష్ కుటుంబ భరోసా ఇంచార్జ్. వంశీ మరియు బి. లక్ష్మణ్ డి. లక్ష్మన్. పి. నవీన్ కుమార్ డి. వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ వైర్లు రి-అలైన్మెంట్ చేసుకోవాలి, తొలగించాలి

**టీజీఎన్‌పీడీసీఎల్ సంస్థ సీఎండీ వరుణ్ రెడ్డి**

**జైపూర్, ఆగష్టు 19 (జనంసాక్షి) :** నార్దర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ (టీజీఎన్‌పీడీసీఎల్) కార్పోరేట్ కార్యాలయం, విద్యుత్ భవన్ హన్మకొండలో మంగళవారం సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి 16 సర్కిళ్ల ఎస్ఈ, డీఈ ఆపరేషన్, డీఈ టెక్నికల్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది నుంచి పోల్ ల పైన ఉన్న కేబుల్ వైర్లు తొలగించమని కేబుల్ ఆపరేటర్లకు విన్నవించిన పట్టించుకోవడం లేదని, విద్యుత్ ప్రమాదాల జరుగుతున్నాయని ,అందుకు అనుగుణంగా కేబుల్ వైర్లు రి-అలైన్మెంట్ చేసుకోవాలని లేని యెడల తొలగించాలని 16 సర్కిళ్ల ఎస్ .ఈ లను ఆదేశించారు . గుత్తులుగా కేబుల్ వైర్లు ఉండటం చేత ప్రమాదాలు జరుగుతున్నాయని, మొదట ప్రజల భద్రత ముఖ్యమని పేర్కొన్నారు . చక్కగా ఒక పద్ధతి ప్రకారం కేబుల్ వైర్లు అమర్చుకోవాలని సూచించారు . లేని యెడల తొలగించాలని స్పష్టం చేశారు .